

ఖమ్మంలో మహా నటి

ప్రముఖ నటి కీర్తి సురేష్.. ఖమ్మం నగరంలో శనివారం సందడి చేశారు. ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన ఆమెను చూసేందుకు అభిమానులు భారీగా తరలివచ్చారు.

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని వివిధ మిల్లులకు పౌరసరఫరాల సంస్థ గతేడాది ఖరీఫ్, రబీ సీజన్లలో కేటాయించిన ధాన్యం మాయమవటం, సీఎంఆర్(కస్టం మిల్లింగ్ రైస్) బియ్యం తిరిగి అప్పగించకపోవటంపై 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమవటంతో కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ విచారణకు ఆదేశించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సైతం పౌరసరఫరాల సంస్థ పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంతటివారైన వదిలేది లేదని ప్రకటించారు. ఇటీవల

మిల్లుల్లో ధాన్యం మాయంపై విచారణ

హైదరాబాద్ నుంచి వచ్చిన టాస్క్‌ఫోర్స్ అధికారులు కొణిజర్ల మండలం గుండ్రాతిమడుగులోని ఓ రైస్ మిల్లులో తనిఖీలు నిర్వహించి రూ.81.60 కోట్లు విలువైన ధాన్యం నిల్వలు పక్కదారి పట్టినట్లు నిర్ధారించారు. మరికొన్ని మిల్లుల్లోనూ ధాన్యం నిల్వలు లేవని, ఇందులో కొందరు అధికారుల ప్రమేయమున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈవ్యవహారంపై అదనపు కలెక్టర్ శ్రీజను విచారణాధికారిగా నియమించారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలత, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్‌కుమార్, డీటీసీఎస్‌లు నిస్సార్, విజయ్‌బాబు సహా రెండు శాఖల్లోని పలువురు అధికారులు, ఉద్యోగులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను అదనపు కలెక్టర్ శనివారం విచారించారు. మిల్లులకు ధాన్యం ఇచ్చిన తర్వాత బియ్యం తీసుకునే వరకు పర్యవేక్షించాల్సినవారు ఏంచేశారని నిలదీసినట్లు సమాచారం. బదిలీపై ఇతర జిల్లాలకు వెళ్లిన నిస్సార్, సురేందర్ అనారోగ్య కారణాలతో విచారణకు హాజరు కాలేదు. ధాన్యం కేటాయింపు, సీఎంఆర్ అంశాలపై విచారణ ఎదుర్కొంటున్న అధికారులు, ఉద్యోగులు ఆందోళనకు గురవుతున్నారు. ఈఅంశం అన్ని ప్రభుత్వ శాఖల్లో చర్చనీయాంశంగా మారింది.

పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం: తుమ్మల

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని.. తద్వారా ప్రజలు ఆరోగ్యంగా జీవించవచ్చని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మేయర్ పునుకొల్లు నీరజతో కలిసి 58వ డివిజన్‌లో మురుగుకాల్వ, సీసీ రహదారి నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. మంత్రి మాట్లాడుతూ దొరైకాలనీ రోడ్డు నిర్మాణానికి రూ.కోటి కేటాయించినట్లు వివరించారు. ప్రజలు ఇబ్బంది పడుతున్న ప్రాంతాల్లో పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ స్థలాల్లో మురుగునీరు, దోమలు చేరకుండా చూడాలన్నారు. కమిషనర్ అభిషేక్ అగస్త్య, కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత, కమర్తపు మురళి, శెట్టి రంగారావు, నల్లమల వేణు, తోటకూర శివయ్య పాల్గొన్నారు.

ఆయిల్‌పాం పంట లాభదాయకం

ఖానాపురం హవేలి: రైతులు లాభదాయకమైన ఆయిల్‌పామ్ పంటను సాగు చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రఘునాథపాలెం మండలం కోటపాడు, వి.ఆర్.బంజర, జి.కె.బంజర, పాపటపల్లి, చిమ్మపూడి, కోయచలకలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలో స్థలం ఉండి, ఇళ్లు లేని పేదల జాబితాను ఫొటోలతో సహా సిద్ధం చేయాలని, అందుకు సంబంధించిన వివరాలను పంచాయతీ కార్యదర్శుల ద్వారా సేకరించాలని ఆదేశించారు. రూ.2 లక్షలపై రుణాలున్న రైతులకు త్వరలో షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ చేస్తామన్నారు. రైతు భరోసా పథకం త్వరలో అమలవుతుందని మంత్రి తెలిపారు. పంటల బీమా పథకాన్ని ప్రభుత్వం అమలుచేస్తోందని, రైతుల తరపున పూర్తిస్థాయిలో ప్రీమియాన్ని ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. ఎత్తిపోతల పథకం పెట్టి మండలంలోని అన్ని గ్రామాలకు సాగర్ నీళ్లు తీసుకువచ్చే బాధ్యతను తాను తీసుకుంటానని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ ఈఈ వెంకట్‌రెడ్డి, తహసీల్దారు విల్సన్, ఎంపీడీఓ అశోక్, ఎంపీఓ శ్రీనివాసరెడ్డి, డీఈ మహేశ్, ఏఈ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం నగరంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ప్రతి మగువా లక్ష్మీస్వరూపమే!



భద్రాచలం, న్యూస్‌టుడే

విజయదశమి సందర్భంగా దేవీ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకొంటున్నారు. భద్రాచలం రామాలయంలో అష్టలక్ష్ముల అలంకారాలు ఆధ్యాత్మికతను చాటుతున్నాయి. ప్రతి మగువా లక్ష్మీస్వరూపమే. ఇలాంటి స్ఫూర్తి రగిలించే అంశాలు దసరా ఉత్సవాల్లో ఇమిడి ఉన్నాయి.



వృత్తిని దైవంగా భావించాలి

రమాదేవి, రామాలయం ఈఓ

వృత్తిని భగవంతుడి స్వరూపంగా భావించటమే లక్ష్మీతత్వం. ఉద్యోగం ద్వారా లభించే గుర్తింపు భావితరాలకు ఆదర్శమవ్వాలి. చేసేపనిలో పారదర్శకత ఉండాలి. ప్రస్తుత సమాజంలో ప్రతి మగువా తమతమ రంగాల్లో దూసుకెళ్లాలి. అనుకున్నది సాధించాలనే పట్టుదల ఉంటే అదే శ్రీరామరక్షగా మారుతుంది.



భక్తితో కటాక్షం

కంచెర్ల నాగలక్ష్మి, భక్త రామదాసు వంశంలో పదోతరం కోడలు

గజలక్ష్మిని ఆరాధించి దేవేంద్రుడు మూడు లోకాలపై ఆధిపత్యం ప్రదర్శించాడు. దేవతలంతా ఒక్కటై వచ్చి దీవెనలందించాలంటే భక్తికి మించిన సాధనముండదు. భక్తిని మహాసంపదగా భావిస్తే గజలక్ష్మి కటాక్షం కలిగినట్లే. చిన్నచిన్న విషయాలకు ఆందోళనకు గురవకుండా ప్రశాంతంగా ఆలోచించే శక్తిని పొందవచ్చు.



కీర్తి.. నిజమైన ధనం

సరోజమ్మ, అనాథాశ్రమ నిర్వాహకురాలు, భద్రాచలం

ఏది సాధించాలన్నా ధనమే మూలమని నమ్ముతుంటారు. ధనం అంటే కేవలం డబ్బులు మాత్రమే కాదు. మనం సాధించిన కీర్తి కూడా ధనలక్ష్మి స్వరూపమే. ఇందుకు లాభాపేక్ష లేని త్రికరణ శుద్ధి అవసరం. పరోపకారం, దయ అనే గుణాలను విస్తరిస్తే శక్తిస్వరూపంగా మారవచ్చు. ఆకలితో ఉన్నవారికి కడుపు నిండా అన్నం పెట్టినప్పుడే ధనం ఉద్దేశం నెరవేరుతుంది.



చదువే ఐశ్వర్యం

తోటమళ్ల రమ, ఇన్‌ఛార్జి ఎంఈఓ, భద్రాచలం

ఐశ్వర్యం అంటే శాసనపరమైన శక్తిసామర్థ్యాలు అని అర్థం. సమాజ హితం కోరే మాటలకు పదునెక్కువ. అది చదువుతోనే సాధ్యం. చదువు అబ్బితే అదే అనంత ఐశ్వర్యం. ఎప్పటికీ మన నుంచి దూరమవని ఆస్తి చదువే.

అవాంతరాలు ఎదురైనా ఆగిపోవద్దు..

విజయలక్ష్మి, ఎస్సై, భద్రాచలం

మాదకద్రవ్యాలతో యువత పెడదోవ పట్టే ప్రమాదముంది. మత్తుపదార్థాల జోలికి వెళ్తే జీవితాలు ఛిద్రమవుతాయి. చెడు వ్యసనాలను తొలినాళ్లలోనే గుర్తించి మానేయాలి. తల్లిదండ్రుల ఆకాంక్షలను గౌరవిస్తూనే సొంత లక్ష్యాల సాధనకు పట్టుదలతో ముందుకు కదలాలి. ఎలాంటి అవాంతరాలు ఎదురైనా ధైర్యంగా పోరాడితే ప్రతి యువతీ వీరలక్ష్మిగా నిలుస్తుంది. ధైర్యే సాహసే లక్ష్మి.



సత్సంతానంతో సమాజ వికాసం

డా.శ్రీనిధి, గైనకాలజిస్ట్, భద్రాచలం

జీవితంలో నిలదొక్కుకోలేదని కొందరు వివాహాలను ఆలస్యం చేస్తున్నారు. ఇంకొంతమంది అవగాహన లేక చిన్న వయస్సులోనే పెళ్లిపీటలు ఎక్కుతున్నారు. ఈవిషయంలో చట్టాలను గౌరవించటంతో పాటు శాస్త్రీయంగానూ ఆలోచించాలి. గతంతో పోల్చితే ఆడపిల్లలపై వివక్ష తగ్గింది. పిల్లలు ప్రయోజకులుగా ఎదగటానికి మార్గం ఏర్పర్చగలిగితే అదే సత్సంతానమవుతుంది. సమాజ వికాసానికి దోహదపడుతుంది.



ధాన్యమే లక్ష్మి

కొమరం బుచ్చమ్మ, గిరిజన రైతు, భద్రాచలం

సకాలంలో వానలు కురిస్తేనే దేశం సస్యశ్యామలంగా మారుతుంది. మాకుటుంబమంతా ఐదెకరాల్లో పంటలు పండిస్తున్నాం. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇంటికి చేరినప్పుడు కలిగే ఆనందమే వేరు. ధాన్యమే లక్ష్మి అని సంపూర్ణంగా విశ్వసిస్తా. శ్రమను నమ్ముకుంటే విజయం సాధించవచ్చు.

ఆదివారం ప్రత్యేకం



అమ్మే.. తొలి గురువు

తరుణి, న్యాయవాది, భద్రాచలం

మనిషికి అవసరమైన అష్టైశ్వర్యాలను ప్రసాదించటానికి వివిధ రూపాలను ధరించిన అమ్మవారు కరుణాస్వరూపమైన తన నిజరూపంలో అందరినీ అనుగ్రహిస్తుంది. ఈరూపమే మహాలక్ష్మి. ప్రతి ఇంట్లో ఉండే అమ్మనే మహాలక్ష్మి. అమ్మే మనకు తొలి గురువు. అమ్మమాట జవదాటని వారందరూ విజేతలే. మాతృదేవో భవ..!



ప్రయత్న లోపం ఉండొద్దు

హారిక, అంతర్జాతీయ కర్రసాము క్రీడాకారిణి

ఏ రంగంలోనైనా నిర్దేశిత లక్ష్యాలను సాధించేందుకు ప్రణాళిక అవసరం. సమయపాలన ఉండాలి. నిపుణుల సలహాలు పాటిస్తూ సందర్భోచితంగా వ్యవహరించాలి. ప్రయత్న లోపం ఉంటే పోటీ ప్రపంచంలో వెనుకబడినట్టే. విజయం సాధించినా గర్వం తగదు. విజయాన్ని లక్ష్మీరూపంగా గౌరవిస్తేనే మంచిది.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవాలి

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ఉమ్మడి వరంగల్-ఖమ్మం-నల్గొండ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నియోజకవర్గంలో అర్హులైన ఉపాధ్యాయులు ఓటరుగా నమోదుకు ఫారం-19 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. సంబంధిత అధికారులతో కలెక్టరేట్‌లోని తన కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2019లో జరిగిన ఎన్నికల్లో జిల్లాలో 3,634 మంది ఓటర్లుగా నమోదైనట్లు తెలిపారు. వీరిలో పురుషులు 2318, మహిళలు 1316 మంది ఉన్నారని వివరించారు. ఎమ్మెల్సీ ఎన్నికలకు ముందు ఓటరు జాబితా రూపొందిస్తారని, అర్హులంతా దరఖాస్తు చేసుకోవాలన్నారు. డీఈఓ సోమశేఖర శర్మ, జిల్లా ఇంటర్ విద్యాధికారి రవిబాబు, ప్రభుత్వ కళాశాలల ప్రధానాచార్యులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్

ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ ఎ.శ్రీనివాసరావు శనివారం ప్రకటించారు. కొత్తగా ఏర్పాటు చేసిన ఆరు ట్రేడ్‌లకు నేరుగా వచ్చి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

- **ట్రేడ్‌లు ఇవీ:** మాన్యుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మాన్యుఫ్యాక్చరింగ్, ఆర్టిజన్ యూజింగ్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్(మెకానికల్), అడ్వాన్స్‌డ్ సీఎన్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికల్.. అభ్యర్థులు నేటి (ఆదివారం) నుంచి బుధవారం ఉదయం 11 గంటలలోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

పండగ నాటికి పదవులొచ్చేనా..?

ఈటీవీ, ఖమ్మం: రాష్ట్రవ్యాప్తంగా 78 మార్కెట్లకు పాలకవర్గాలు కొలువుదీరినా ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లోని మరో పది మార్కెట్ల పదవులు కొలిక్కిరావటం లేదు. రాష్ట్రంలోనే రెండో అతిపెద్దదైన ఖమ్మం వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం ఎంపిక ప్రక్రియ కొలిక్కిరాలేదు. దసరా నాటికైనా అన్ని మార్కెట్లకు పాలకవర్గాలను ప్రకటిస్తే.. తమకు పదవులొస్తాయని పలువురు ఆశిస్తున్నారు. ఇక రాబోయేది మార్కెట్ సీజన్ కావటంతో పాలకవర్గాలు కొలువుదీరాల్సిన అవసరం కనిపిస్తోంది.

ఆశావహుల పోటాపోటీ

ఖమ్మం జిల్లాలో ఖమ్మం, మధిర, వైరా, నేలకొండపల్లి, మద్దులపల్లి, కల్లూరు, సత్తుపల్లి, ఏన్కూరు, భద్రాద్రి జిల్లాలో కొత్తగూడెం, ఇల్లెందు, బూర్గంపాడు, భద్రాచలం, చర్ల, దమ్మపేటలో మార్కెట్ యార్డులున్నాయి. నేలకొండపల్లి, మద్దులపల్లి, కల్లూరు, సత్తుపల్లి మార్కెట్లకు ఇటీవల పాలకవర్గాలు కొలువుదీరాయి. ఖమ్మం, మధిర, వైరా మార్కెట్ ఛైర్మన్ పదవులు బీసీ జనరల్, ఏన్కూరు ఛైర్మన్ పదవి ఎస్టీ కోయ, భద్రాద్రి జిల్లాలోని మార్కెట్ల ఛైర్మన్ పదవులన్నీ ఎస్టీలకు దక్కనున్నాయి. ఆయా మార్కెట్ కమిటీల ఛైర్మన్, డైరెక్టర్ల పదవుల కోసం ఆశావహులు చాలాకాలంగా



ఎదురుచూస్తున్నారు. స్థానిక ప్రజాప్రతినిధి సిఫార్సు అవసరమవుతుండటంతో మంత్రులు, ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. మొదటి నుంచి కాంగ్రెస్‌లో ఉన్నవారికే పదవులు కట్టబెట్టాలని సీనియర్లు కోరుతుంటే.. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు హస్తం గూటికి చేరిన నాయకులూ తమవంతు ప్రయత్నం చేస్తుండటంతో ప్రజాప్రతినిధులకు తలనొప్పిగా మారింది. కొత్తగూడెం మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవిపై మిత్రపక్షాలు కాంగ్రెస్, సీపీఐ కన్నేయటం గమనార్హం.

అన్నదాతలకు దన్నుగా

అనేకచోట్ల పాలకవర్గాలు కొలువుదీరకపోవటంతో పంట ఉత్పత్తులను అమ్ముకునేందుకు మార్కెట్ యార్డులకు వచ్చే అన్నదాతలకు ఇబ్బందులు తప్పటం లేదు. రైతులు, వ్యాపారుల మధ్య అనుసంధానకర్తగా వ్యవహరిస్తూనే కర్షకులకు గిట్టుబాటు ధర దక్కేలా చూడాల్సిన బాధ్యత మార్కెట్ పాలకవర్గాలపై ఉంటుంది. ఖమ్మం వ్యవసాయ మార్కెట్‌కు ఈనెలాఖరు నుంచే పత్తి రాక మొదలవుతుంది. ఆ తర్వాత మిరప వస్తుంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో విపణిలో క్రయవిక్రయాల పర్యవేక్షణకు పాలకవర్గం తప్పనిసరి. ఛైర్మన్ సహా పాలకవర్గం లేకపోతే.. ఇష్టారాజ్యంగా కొనుగోళ్లు సాగుతాయన్న వాదన వినిపిస్తుంది. అదే జరిగితే కర్షకులకు గిట్టుబాటు ధర అందటం గగనంగానే మారుతుంది. అంతేకాకుండా ఖమ్మం మార్కెట్ ఆధునికీకరణకు ప్రభుత్వం రూ.100 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం ఈ పనుల పర్యవేక్షణ సక్రమంగా సాగాలంటే పాలకవర్గం కొలువుదీరాల్సిన అవసరముంది. వ్యవసాయ, మార్కెటింగ్‌శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సొంత నియోజకవర్గమైన ఖమ్మంలో మార్కెట్ ఛైర్మన్ పదవి ఎవరిని వరిస్తుందోనన్న ఆసక్తి నెలకొంది. అమాత్యుడి ఆశీస్సులు ఎవరికి ఉన్నప్పటికీ.. వీలైనంత త్వరగా పాలకమండలి కొలువుదీరితేనే అన్నదాతలకు న్యాయం జరుగుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దసరా పండగ నాటికైనా అన్ని మార్కెట్లకు పాలకవర్గాలను ప్రకటించాలని ఆశావహులు, రైతులు కోరుతున్నారు.

గాయత్రీదేవి అవతారంలో దర్శనం



గాయత్రీదేవి రూపంలో అమ్మవారు




శ్రీవారు, అమ్మవార్లను పల్లకీలో తోడ్కొని వస్తున్న భక్తులు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీదేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం తెల్లవారుజామున శ్రీవారికి పంచామృతాలతో అభిషేకం, అనుష్టానాలు, హోమం నిర్వహించారు. దుర్గాదేవి అమ్మవారు గాయత్రీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీవారు, అమ్మవార్లను భక్తులు పల్లకిలో తోడ్కొని వచ్చి భక్తకల్యాణం జరిపారు. అనంతరం 750 మంది భక్తులకు అన్నపూర్ణ భవన్‌లో అన్నదానం చేశారు. ఏర్పాట్లను ఈఓ జగన్మోహన్‌రావు పర్యవేక్షించారు. ధర్మకర్త శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకురాలు కె.విజయకుమారి, ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్‌శర్మ, మురళీమోహనశర్మ, రాజీవ్‌శర్మ, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

సహకార సంఘాలతో సభ్యులకు ప్రయోజనం: జిల్లా జడ్జి

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: సహకార పరపతి సంఘాలను బలోపేతం చేసుకుంటే సభ్యులకు మంచి ప్రయోజనాలు ఉంటాయని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ అన్నారు. ఖమ్మం జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల పరపతి సంఘం సమావేశాన్ని జిల్లా కోర్టులో శనివారం ఏర్పాటు చేశారు. వచ్చిన లాభాలను చెక్కుల రూపంలో సభ్యులకు జిల్లా జడ్జి అందజేశారు. న్యాయశాఖ ఉద్యోగులు నిర్వహిస్తున్న సహకార పరపతి సంఘాన్ని కలిసికట్టుగా బలోపేతం చేసుకోవాలని సూచించారు. ఇప్పటి వరకు రూ.2 లక్షల వ్యక్తిగత రుణం ఇచ్చే అవకాశం ఉన్న పరపతి సంఘం ఇంకా బలోపేతమైతే రూ.5 లక్షల వరకు రుణం మంజూరు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో న్యాయశాఖ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఆర్.శ్రీనివాసరాజు, పరపతి సంఘం బాధ్యులు వెంకటేశ్వరరావు, ఉపేందర్‌రావు, జిల్లా కోర్టు సీఏఓ బి.హరికృష్ణ, నాజర్ కె.రాధేశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయశాఖ ఉద్యోగులకు చెక్కులు అందజేస్తున్న జిల్లా జడ్జి జి.రాజగోపాల్

రేషన్ బియ్యం సరఫరాలో జాప్యం

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

చౌకధరల దుకాణాలకు రేషన్ బియ్యం సకాలంలో చేరడం లేదు. ఒకటో తేదీకి ముందే దుకాణాలకు రవాణా చేయాల్సి ఉంది. ఈనెల 5వ తేదీ నాటికి కేవలం 71.52 శాతం బియ్యం మాత్రమే చేరింది. జిల్లాలోని 748 చౌకధరల దుకాణాల పరిధిలోని 4,11,202 మంది కార్డుదారులకు 6,027.72 మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించారు. వీటిలో ఇప్పటి వరకు 535 దుకాణాలకు 4,069.22 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు. మిగతా 213 దుకాణాలకు ఇంకా 1,958.50 మె.ట. సరఫరా చేయాల్సి ఉంది. ఖమ్మంలోని ఎఫ్‌సీఐ గోదాముల నుంచి జిల్లాకు బియ్యం కేటాయించారు. అక్కడి 8 ఎంఎల్‌ఎస్ (మండల్ లెవల్ స్టాక్) పాయింట్లకు స్టేజ్-1 కాంట్రాక్టర్ రవాణా చేయాల్సి ఉంటుంది. ఎంఎల్‌ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు స్టేజ్-2 కాంట్రాక్టర్లు బియ్యం రవాణా చేస్తారు. ఖమ్మంలోని స్టేజ్-1 కాంట్రాక్టర్ ఎఫ్‌సీఐ గోదాముల నుంచి 8 ఎంఎల్‌ఎస్ పాయింట్లకు కనీసం 20 లారీలు ఏర్పాటు చేసి రవాణా చేయాల్సి ఉండగా లారీలు



తక్కువగా సమకూర్చినట్లు తెలిసింది. అందుకే బియ్యం రవాణా సకాలంలో కాలేదు. ప్రతినెలా 15 వరకు డీలర్లు.. కార్డుదారులకు బియ్యం పంపిణీ చేస్తారు. ఇప్పటికే ఈనెలలో 5రోజులు గడిచిపోయింది.

కార్డుదారులకు పంపిణీ చేస్తాం

చందన్‌కుమార్, పౌరసరఫరాల అధికారి

నిర్ణీత గడువులోపే కార్డుదారులందరికీ బియ్యం పంపిణీ చేయిస్తాం. ఇప్పటివరకు 71.52 శాతం రేషన్ దుకాణాలకు చేర్చాం. ఎఫ్‌సీఐ గోదాముల వద్ద హమాలీల ఆందోళనతో రవాణాలో కొంత జాప్యం ఏర్పడింది. స్టేజ్-1 కాంట్రాక్టర్ ఎక్కువ లారీలు సమకూర్చేలా చర్యలు తీసుకుంటాం.

డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన పూర్తి

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: డీఎస్సీ అభ్యర్థుల ధ్రువపత్రాల పరిశీలన ప్రక్రియ శనివారం ముగిసింది. స్కూల్ అసిస్టెంట్- 475, ఎస్‌జీటీ-790, భాషా పండితులు646, పీడీ/పీఈటీలు 25 మంది ధ్రువపత్రాలను అధికారులు పరిశీలించారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ పర్యవేక్షించారు. కోర్టులో కేసు ఉన్నందున స్పెషల్ టీచర్స్ అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించలేదు.

అభ్యర్థుల ధర్నా.. దరఖాస్తులను స్క్రూటినీ చేసిన తర్వాత రశీదు ఇవ్వకపోవడంతో ఖమ్మంలోని రోటరీనగర్ జడ్పీ ఉన్నత పాఠశాల పరిశీలన కేంద్రంలో అభ్యర్థులు ఆందోళనకు దిగారు. రశీదులు ఇవ్వకుండా దురుసుగా ప్రవర్తించిన డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ శ్రీధర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ జోక్యం చేసుకుని మధ్యాహ్నం 3 గంటలకు ఇప్పించడంతో పరిస్థితి సద్దుమణిగింది. స్పెషల్ ఎడ్యుకేషన్‌కు సంబంధించిన 38 మంది అభ్యర్థుల దరఖాస్తులనూ పరిశీలించాలని ఆందోళన చేశారు. రాష్ట్ర ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తే వెంటనే చేస్తానని డీఈఓ హామీ ఇచ్చారు. టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.విజయ్, శ్యాంసుందర్, వెంగళరావు, పాషా తదితరులు పాల్గొన్నారు.



పరిశీలన కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులు

"Blessed are those who mourn, they will be comforted"... Matthew 5:4
REMEMBRANCE
2nd Death Anniversary
Late Shri Konduru Ananda Rao
MA(Economics), Rtd. Assistant Director
N.S.S.O. Warangal
(Date of Death 06-10-2022)
"We are proud to be guided by your Ethics, Thoughts & Philosophy. Your Memory is the Pillar on which we lean and draw strength from"...
FONDLY REMEMBERED BY
Wife: Merugu Suhrulathadevi
Son: Konduru Kiran Prabhu (Late), Daughters, Son in laws, Grand Daughter, Grand Son, Family Relatives & Friends



జ్ఞాపకాల మదిలో..
జాతస్య హిధ్రువో మృత్యుః ధ్రువం జన్మ మృత్యస్యచ
తస్మాద పరిహార్యేర్థే నత్వం శోచితు మర్హసి
మీరు చూపిన ఆత్మీయత..
అనురాగం మా అభివృద్ధికి వేసిన పూబాట
మీరు భౌతికంగా దూరమైనా మా చెంత ఉన్నట్లే ఉంది.
ఏమిచ్చి రుణం తీర్చుకోను మా యదలోతుల్లోని
భావాలను అక్షర రూపంలో నివేదించడం తప్ప
స్మృతి, వర్ధంతి, జయంతి
ప్రకటనల వివరాలకు
ఖమ్మం: 8008510764, 8008709925, 8008709924
కొత్తగూడెం: 8008709920, సత్తుపల్లి: 8008001776
భద్రాచలం, మధిర, ఇల్లెందు: 8008510764

(c) eenadu

రాములోరికి రత్నాంగి అలంకారం

70 వేల రత్నాలతో సిద్ధమవుతున్న వస్త్రం

భద్రాచలం, న్యూస్‌టుడే

భద్రాచలం రాములవారికి త్వరలోనే రత్నాంగి అలంకారం ఏర్పాటు చేయనున్నారు. దాతల సాయంతో ప్రముఖ స్థపతి దండపాణి దీన్ని కొద్ది నెలలుగా తయారు చేస్తున్నారు. సుమారు రూ.కోటి వరకు ఇందుకు వెచ్చించే వీలుంది. నాణ్యమైన రాగి రేకుపై రత్నాలను పొదిగి ఈ అలంకారాన్ని సిద్ధం చేస్తున్నారు. మొదట్లో 30 వేల రత్నాలను ఉపయోగించాలని భావించినప్పటికీ సీతారామ లక్ష్మణుల వారి ధ్రువమూర్తులకు పూర్తి స్థాయిలో వస్త్రాలను తయారు చేయాలంటే 70 వేల రత్నాలు అవసరం ఉంటుందని సమాచారం. ఇవి సుదీర్ఘ కాలం మన్నిక అయ్యేలా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. వచ్చే నెలలో ఈ అలంకారం అందుబాటులోకి వస్తుందని భావిస్తున్నారు. అది వీలుకాని పక్షంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాల తరుణంలో రత్నాంగి అలంకార దర్శన భాగ్యం భక్తులకు కలగనుంది.

★ రాములవారికి నిత్యం ప్రత్యేక పూజలు సాగుతుండటంతో భక్తులకు కన్నుల పండగే.. సోమవారం ముత్యాల వస్త్రాల అలంకారంలో రామయ్య దర్శనం ఉంటుంది. శుక్రవారం స్వర్ణ కవచాల అలంకారం నిర్వహిస్తున్నారు. ఆదివారం అభిషేకం, శనివారం బంగారు తులసీ దళార్చన చేస్తున్నారు. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని ఏదో ఒక రోజున రత్నాంగి అలంకారం ఉండేలా వైదిక పెద్దలు నిర్ణయం తీసుకోనున్నారు. ఆలయ శిఖరాన్ని బంగారంతో తాపడం చేయించేందుకు గతంలో ఓ దాత ముందుకు వచ్చినా



ఆ తర్వాత ఇది కార్యరూపం దాల్చలేదు. ప్రధాన ఆలయంలో బంగారు, వెండి వాకిళ్లు ఉన్నాయి. మిగతా చోట్ల పెద్ద కోవెళ్లలో అంతరాలయం మొత్తం బంగారు, వెండి తాపడాలతో శోభను సంతరించుకుంటున్నందున ఇక్కడా దాతల సాయంతో మరింత వైభవాన్ని తీసుకురావాలని భక్తులు ఆశిస్తున్నారు. కల్యాణ మూర్తులకు 5 కిలోల శోభా కవచ అలంకారంపైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇప్పటికే ఇందుకు దాతలు విరాళాలు ఇచ్చారు.

రథోత్సవాల వేళ..

దాదాపు నాలుగు దశాబ్దాల కిందట తయారైన కర్రల రథంలో స్వామివారి ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. దీనికి అడపాదడపా మరమ్మతులు చేయిస్తూ ఉపయోగిస్తున్నారు. భవిష్యత్తు అవసరాలకు రూ.50 లక్షలతో కర్రలతో మరో రథాన్ని తయారు చేయించగలిగితే శోభాయాత్రకు ఇబ్బంది రాకుండా చూడవచ్చు. ఆలయం నుంచి తాత గుడి వరకు సాగే రథోత్సవాలలో విద్యుత్తు తీగలు తగలకుండా ఈ రథం రూపకల్పన ఉండాలి.

15న దాతలకు సన్మానం..

రూ.లక్షకు పైబడి విరాళాలు అందించిన దాతలకు 15న రామాలయంలో సన్మానం చేసేందుకు దాతలకు ఈఓ రమాదేవి ఆహ్వాన పత్రికలను పంపారు. దాదాపు వెయ్యి మంది ఈ కోవలో ఉంటారని అంచనా. ఆ రోజు స్వామివారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలను అందించి సన్మానం చేయనున్నారు. గత ఏడాది ఇలాగే సన్మానం చేయగా విరాళాలు పెరిగినట్లు భావిస్తున్నారు.

ధైర్యలక్ష్మీ పాలయమాం!

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మూడో రోజు శనివారం దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి అమ్మవారికి అలంకరణలు, పూజాది కార్యక్రమాలు జరిగాయి. శ్రీస్తంభాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో అమ్మవారు ధైర్యలక్ష్మీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. గుట్టలబజారులోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాలయంలో అమ్మవారికి మానసా దేవి అలంకరణ చేశారు. జమ్మిబండ, ప్రశాంతినగర్, గాంధీచౌక్‌లోని మండపాల్లో అమ్మవారిని భక్తులు దర్శించుకొని పూజలు నిర్వహించారు.

– ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే



శ్రీస్తంభాద్రి లక్ష్మీనర్సింహస్వామి దేవస్థానంలో ధైర్యలక్ష్మీ అలంకారంలో అమ్మవారు



జమ్మిబండ వేదికపై అమ్మవారికి పూజలు



ప్రశాంతి నగర్‌లో..

రామయ్యకు బంగారు తులసీ దళార్చన

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు చేశారు. బంగారు తులసి పూజలను ఘనంగా కొనసాగించారు. పసిడితో తయారు చేసిన తులసీ దళాలను సీతారాముడి పాదాల చెంత ఉంచి అర్చన నిర్వహించారు. వైదిక పెద్దలు క్షేత్ర విశిష్టతను ప్రవచనం చేసిన తీరు భక్తులను మంత్రముగ్ధులను చేసింది. సీతమ్మకు యోక్త్రధారణ, రామయ్యకు యజ్ఞోపవీత ధారణ నిర్వహించారు. నిత్య కల్యాణంలో భాగంగా జీలకర్ర బెల్లం, మాంగల్యధారణ కొనసాగించారు. తలంబ్రాల వేడుక నిర్వహించారు. దర్బారు సేవ తన్మయత్వాన్ని నింపింది. ఆదివారం మూలవిరాట్‌కు అభిషేకం చేస్తారు. బంగారు పుష్పార్చన నిర్వహించనున్నారు.

ఆర్డీఓకు భూసేకరణ బాధ్యత.. రామాలయం మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మొదటి విడతగా రూ.60.20 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ మొత్తంతో మాడ వీధులను విస్తరించాల్సి ఉండగా 46 ఇళ్లు అడ్డుగా ఉన్నాయి. ఇందులో ఒకరు ఇప్పటికే కోర్టును ఆశ్రయించినట్లు సమాచారం. ఈ క్రమంలో ఇళ్లను కోల్పోయే నిర్వాసితులతో చర్చించి ఒప్పించేందుకు ఆర్డీఓ దామోదర్‌రావుకు ఉన్నతాధికారులు బాధ్యతలు అప్పగించారు. ఇళ్లను తొలగించి సుమారు ఎకరం స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి. ఇదే క్రమంలో బాధితులకు పరిహారం ఇవ్వడంతో పాటు మెరుగైన పునరావాసం కల్పించేందుకు ఆర్డీఓ చర్యలు చేపట్టనున్నారు.

కానిస్టేబుల్ కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థికసాయం



కొత్తగూడెం నేరవిభాగం, న్యూస్‌టుడే: ఇటీవల మృతి చెందిన కొత్తగూడెంకు చెందిన కానిస్టేబుల్ రమణారెడ్డి కుటుంబానికి 2000 బ్యాచ్ కానిస్టేబుల్స్ రూ.2 లక్షల సాయాన్ని చెక్కు రూపంలో ఎస్పీ బి.రోహిత్‌రాజు చేతుల మీదుగా శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసరావు, 15 మంది కానిస్టేబుల్స్ పాల్గొన్నారు.

ఆరుగురు జీఎంల బదిలీ

కొత్తగూడెం సింగరేణి, న్యూస్‌టుడే: సింగరేణి మైనింగ్ విభాగంలో ఆరుగురు జనరల్ మేనేజర్లను బదిలీ చేస్తూ శనివారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. జీఎం ఇన్ఫర్మేషన్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ అయినాల రవికుమార్‌ను క్వాలిటీ మేనేజ్‌మెంట్‌కు, పర్యావరణ జీఎం ఎ.మనోహర్ కార్పొరేట్ ప్రాజెక్టు, ప్లానింగ్‌కు, క్వాలిటీ మేనేజ్‌మెంట్ జీఏ ఆర్. నారాయణరావు రీసెర్చ్, డెవలప్‌మెంట్‌కు, రీసెర్చ్, డెవలప్‌మెంట్ జీఎం బానోతు సైదులును పర్యావరణ విభాగానికి, మెటీరియల్ ప్రొక్యూర్‌మెంట్ జీఎం విజయభాస్కరరెడ్డిని కాంట్రాక్టు మేనేజ్‌మెంట్ విభాగానికి, మరో జీఎం బత్తుల శ్రీనివాసరావును ఇన్ఫర్మేషన్, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ విభాగానికి జీఎంగా బదిలీ చేశారు.

మరో నలుగురు అధికారులకు..

కొత్తగూడెం సింగరేణి, న్యూస్‌టుడే: సింగరేణిలో నలుగురు అధికారులను బదిలీ చేస్తూ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ అయ్యాయి. గోలేటి ఓసీలో డీవైజీఎంగా పనిచేస్తున్న నాయని ఉమాకాంత్‌ను బెల్లంపల్లి ఏరియా సెక్యూరిటీ అధికారిగా, శ్రీరాంపూర్‌లోని టింబర్‌యార్డులో అదనపు మేనేజర్‌గా పనిచేస్తున్న ఎస్.జక్కారెడ్డిని శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ అధికారిగా, శ్రీరాంపూర్ ఏరియా సెక్యూరిటీ అధికారి సిలివేరి మురళీమోహన్‌ను భూపాలపల్లి ఏరియా సెక్యూరిటీ అధికారిగా, భూపాలపల్లి ఏరియా సెక్యూరిటీ అధికారి టి.రవిని శ్రీరాంపూర్ ఓసీ-2 సూపరింటెండెంట్ ఇంజినీర్‌గా బదిలీ చేశారు.

మరింత మెరుగ్గా ఆర్టీసీ పార్సిల్ సేవలు

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: ఖమ్మం రీజియన్‌లో 35 లాజిస్టిక్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ లాజిస్టిక్ ఏటీఎం ఎ.పవన్‌కుమార్ తెలిపారు. గతంలో బస్టాండ్‌లకే పరిమితమైన సేవలను గ్రామీణ, మండల కేంద్రాలకు విస్తరించినట్లు వెల్లడించారు. అతి తక్కువ ధరలకే వినియోగదారుల పార్శిళ్లను ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన పట్టణాలు, బెంగళూరు నగరానికి చేరవేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర వివరాలకు app.tgsrtclogistics.co.in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని సూచించారు. రీజియన్‌లో సేవల కోసం ఖమ్మం-91542 98583, మధిర-91542 98582, సత్తుపల్లి-91542 98585, కొత్తగూడెం-91542 98587, భద్రాచలం-91542 98586, మణుగూరు-91542 98588 నెంబర్లను సంప్రదించాలని స్పష్టం చేశారు.

జీవీ మాల్ నూతన షోరూం ప్రారంభం

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఖమ్మం ప్రజల అభిమానం మరువలేనిదని ప్రముఖ సినీ కథానాయిక కీర్తి సురేష్ పేర్కొన్నారు. ఖమ్మం నగరంలోని వైరా రోడ్డు చైతన్యనగర్ వద్ద 'జీవీ మాల్' నూతన షోరూం శనివారం ప్రారంభమైంది. తొలుత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కత్తిరించి షోరూంను ప్రారంభించారు. అనంతరం వచ్చిన కీర్తి సురేష్ జ్యోతి వెలిగించారు. ఆమెను చూసేందుకు అభిమానులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఫొటోలు, సెల్ఫీలు దిగేందుకు పోటీ పడ్డారు. జీవీ మాల్ 17వ స్టోర్‌ను ఖమ్మంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని తెలిపారు. అన్ని వయసుల మహిళలకు నచ్చేలా చీరలు, ఆధునిక వస్త్రాలు బాగున్నాయని, పండుగ ఆఫర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతకు ముందు హైపర్ ఆది, రాంప్రసాద్ చేసిన కామెడీ ప్రదర్శనలు అభిమానులను అలరించాయి. జీవీ మాల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. వైరా రోడ్డులో 45 వేల అడుగుల విస్తీర్ణంలో భారీ షోరూంను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. అపరిమిత కలెక్షన్లు, అద్భుతమైన మోడల్స్‌లో అందుబాటు ధరల్లో ఉన్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో గుర్రం వాసు, గుర్రం మురళీ, కుటుంబ సభ్యులు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ నాయకులు, షోరూం ఉద్యోగులు పాల్గొన్నారు.



జ్యోతి వెలిగిస్తున్న సినీనటి కీర్తి సురేష్, చిత్రంలో జీవీ మాల్ యాజమాన్యం కుటుంబ సభ్యులు

ఉదయం, సాయంత్రం.. నడకయాతన

పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఏటా కష్టాలు తప్పడం లేదు. ఇక్కడ మొత్తం 450 మంది విద్యార్థులు ఇంటర్మీడియట్ విద్య అభ్యసిస్తున్నారు. బస్టాండు నుంచి కళాశాలకు ప్రత్యేకంగా రవాణా సదుపాయం లేకపోవడంతో.. ఉదయం, సాయంత్రం మొత్తం 6 కిలోమీటర్లు దూరం నడిచి రావాల్సి వస్తోందని విద్యార్థులు వాపోతున్నారు. బస్సు సదుపాయం కల్పించాలని వారు ఉన్నతాధికారులను కోరుతున్నారు. ఈ విషయాన్ని 'న్యూస్‌టుడే' కళాశాల నిర్వాహకుల దృష్టికి తీసుకెళ్లగా.. సమస్యను ఉన్నతాధికారులు, కలెక్టర్‌కు వివరించి పరిష్కారానికి చొరవ తీసుకొంటామన్నారు. – కొత్తగూడెం విద్యావిభాగం, న్యూస్‌టుడే



జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో ద్వితీయ స్థానం

సత్తుపల్లి, కల్లూరు, న్యూస్‌టుడే: జార్ఖండ్ రాష్ట్రం సిండేగా జిల్లాలోని ఆల్బర్ట్ ఎక్కా స్టేడియంలో సెప్టెంబరు 28నుంచి ఈ నెల 2వ తేదీ వరకు నిర్వహించిన 34వ సబ్ జూనియర్ జాతీయ స్థాయి ఖోఖో టోర్నీలో తెలంగాణ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. సత్తుపల్లిలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు చీకటి శ్రీదేవి రాష్ట్ర జట్టుకు మేనేజర్, కోచ్‌గా వ్యవహరించారు. సెమీస్‌లో కర్ణాటకపై విజయం సాధించిన తెలంగాణ ఫైనల్స్‌లో మహారాష్ట్రతో తలపడి ద్వితీయ స్థానాన్ని దక్కించుకుంది. రాష్ట్ర ఖోఖో అసోసియేషన్, జిల్లా అసోసియేషన్ బాధ్యులు, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయులు జట్టుకు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. శ్రీదేవి తమ కుమార్తె యోజిత జ్ఞాపకార్థం 18 మంది క్రీడాకారులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు.



ద్వితీయ బహుమతితో టీమ్ మేనేజర్ శ్రీదేవి, విద్యార్థులు

ముగిసిన రెజ్లింగ్ పోటీలు

ధన్వాడ, న్యూస్‌టుడే: నారాయణపేట జిల్లా ధన్వాడ మండల కేంద్రంలో రెండు రోజులుగా కొనసాగుతున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్) బాలికల రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలు శనివారం ముగిశాయి. అండర్-17 విభాగంలో 65 కిలోల విభాగంలో గీతాహర్షిణి (ఖమ్మం) విజేతగా నిలిచారు. విజేతలు జాతీయ పోటీల్లో పాల్గొననున్నారు.

గెలుపొందిన ఖమ్మం జట్టు

కామారెడ్డి క్రీడావిభాగం, న్యూస్‌టుడే: కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ పాఠశాలలో తెలంగాణ సబ్ జూనియర్ అంతర్ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. బాలికల విభాగంలో పూల్-ఏలో ఖమ్మం జట్టు విజయం సాధించింది.

మురిపించేలా మ్యూజియాన్ని సిద్ధం చేయండి: పీఓ

భద్రాచలం, న్యూస్‌టుడే: భద్రాచలం ఐటీడీఏలోని గిరిజన మ్యూజియానికి వచ్చే పర్యాటకులు మురిసిపోయేలా ఏర్పాట్లు చేపట్టాలని పీఓ రాహుల్ సూచించారు. రెండు నెలల్లోగా నిర్ణయించిన అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. శనివారం ఆయన అధికారులతో కలిసి మ్యూజియాన్ని సందర్శించారు. రామాలయ దర్శనానికి వచ్చే భక్తులకు ఇక్కడ చూడదగిన ప్రదేశంగా దీన్ని సిద్ధం చేయాలని సూచించారు. ఆదివాసీల సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా వెదురు కుటీరాలను, కుర్చీలు, బల్లలు, సోఫాలను నిర్మించాలని, పిల్లలను ఆకట్టుకునేలా మట్టితో ఇళ్లను తయారు చేయాలని, చేపల కొలను నిర్మించాలని సూచించారు. సెల్ఫీలు దిగేందుకు ప్రత్యేక విభాగాన్ని తయారు చేయాలన్నారు. గిరిజన వంటల రుచిని చూపించేందుకు రెస్టారెంట్‌ను ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

విద్యార్థుల సామర్థ్యం పెరగాలి.. ప్రాథమిక స్థాయిలోనే ప్రతి విద్యార్థి సామర్థ్యం పెరగాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పీఓ సూచించారు. తన కార్యాలయంలో వేదిక్ గణిత ఉపాధ్యాయులు, అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కూడికలు, తీసివేతలు, గుణకారాలు, బాగహారాలు తప్పనిసరిగా రావాలని, ఇందుకు సులభమైన పద్ధతుల్లో బోధన సాగించాలని వెల్లడించారు. ఆంగ్లం, గణితంలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటేలా బోధించాలని సూచించారు. యూనిట్ అధికారులు పాల్గొన్నారు.



మ్యూజియం వద్ద పరిశీలిస్తున్న పీఓ రాహుల్, అధికారులు

EENADU Classifieds

BUSINESS SERVICES

FOR SALE

For Sale Excellent Condition overhead 15T Crane, Injection Moulds for Jumbo, F&V Milk Etc. for more details Contact @ 9904944615 or mail to tarkesh1patel@yahoo.co.in

CONSULTANCY SERVICES

We provide consultancy services for contractors working on road projects at pan India level. interested parties may contact us at vaishno.corporatecommunications@gmail.com

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PEOPLE CARE

OLD AGE HOME

ఒమేగా హోంకేర్ వంట / ఇంటిపని, వృద్ధులను, పేషెంట్లని, చిన్నపిల్లలను 24 గం|| చూసుకొనుటకు మీ ఇంటి వద్దకే కేర్‌టేకర్స్‌ని పంపబడును. హైదరాబాద్. ✆ 89776 39664, 89776 39665.

రామకృష్ణ గ్రూపు (TG No-1) Hyd వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 9160691122, 9515104450.

REAL ESTATE

ఖమ్మం మమతరోడ్ హనుమాన్‌నగర్ 240 చ॥గ॥ ప్లాట్, పాకబండ బజార్ 168 చ॥గ॥ ప్లాట్, ముస్తఫానగర్ మెయిన్‌రోడ్ 368 చ॥గ॥ ప్లాట్ మమత హాస్పటల్ రోడ్ G+3 3BHK-1, 2BHK-4, 1BHK-1 అమ్మబడును. 9985121379, 9396311288.

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. 93999 55545.

FLAT FOR SALE

HMDA Medipally Dmart B/S, Flats 1150 to 1550, 1700 Sft, Ready to occupy & 180 Sqy, G+3+ Pent, 80 & 60 Sq.Y. Houses Sale. 9985191111.

ఖమ్మం మమత హాస్పటల్ వద్ద విలాసవంతమైన 3 బెడ్‌రూమ్స్ తూర్పు ఫేసింగ్ ఫ్లాట్స్ అన్ని వసతులతో అమ్మబడును. బుకింగ్స్ జరుగుచున్నవి. ✆ 9010481234.

ఖమ్మం, రాపర్తినగర్‌లో East 3 BHK 1672 SFT, West 2 BHK 1332 SFT గల గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్‌లు అమ్మకానికి కలవు. సెల్: 9490144185.

ఖమ్మం మామిళ్లగూడెంలో నిర్మాణంలో ఉన్న TG Rera Registered 2 BHK అపార్ట్‌మెంట్స్ East 1233, West 1375, East 2466 SFT 3 BHK 5th Floor అమ్మకానికి కలవు. Cell: 9494863853.

ఖమ్మం ఇల్లెందురోడ్ ఖానాపురం హవేలి అలీటవర్స్ నందు 2BHK 1100Sft 5th ఫ్లోర్ ఫ్లాట్ అమ్మకంనకు కలదు. (రేణుకా చౌదరి ఓల్డ్ ఆఫీస్ దగ్గర) సంప్ర॥: 9949746748, 9440345539.

HOUSE FOR SALE

G+1 Building with pillars sale, 4 rooms (top 2, ground 2) 2baths, 74yds, very Nr Rail Stn, Rajaka st, kmm. Ph: 9000937601

ఖమ్మం, వరంగల్ క్రాస్ రోడ్, భారత్ పెట్రోల్ బంక్ వెనకాల నార్త్ ఈస్ట్ కార్నర్ మరియు ఈస్ట్ ఫేసింగ్ 206, 194 గజాలలో నూతనంగా నిర్మించబడుతున్న ఇండ్లు అమ్మకానికి కలవు. సెల్: 6301625575.

హైదరాబాద్, పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ సేల్, 4.5 ఎ॥ లగ్జరీ పార్క్, లక్ష SFT లగ్జరీ ప్రీమియం క్లబ్ హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph. 9666685222.

ఖమ్మం జిల్లా, మధిర, అంబేద్కర్ సెంటర్, గీతా మందిర్ రోడ్‌లో తూర్పు ముఖం (298 చ॥గ॥ స్థలం+ బిల్డింగ్) గల 6-70 ఇల్లు అమ్మబడును. ధర: Rs. 70 లక్షలు. సంప్ర: 9701483054, 6305442306

శ్రీరామ్‌నగర్ St. No.2లో 266 గజాల స్థలంలో రెండు అంతస్థుల బిల్డింగ్ అన్ని వసతులతో (దక్షిణం ఫేస్) ఉన్న బిల్డింగ్ అమ్మబడును. Cell: 7842376798.

LAND FOR SALE

అరఎకరం భూమి (2420 గ||) గేటెడ్ కమ్యూనిటీ మరియు మామిడి చెట్లుతో జడ్చర్ల తరువాత ఈస్ట్/ వెస్ట్/ సౌత్ 3 రోడ్ల ఫేసింగ్‌తో వెంటనే అమ్మకం. సంప్ర: 98663 11583.

PLOT FOR SALE

ఖమ్మం శ్రీసిటీ వైరారోడ్డు న్యూ కలెక్టరేట్ దగ్గర ఫేస్-1 వెంచర్ నందు తూర్పు ప్లాటు మరియు పడమర ప్లాట్లు అమ్మబడును. 9966188886.

ఖమ్మం నూతన కలెక్టరేట్ సమీపంలో వైరారోడ్ వద్ద 3 రోడ్లు క్రమంలో 1200 గజాల పంచాయతీ ప్లాట్ నేరుగా యజమానితో అమ్మబడును. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అద్భుత పెట్టుబడి. 8096614489.

ఖమ్మం జిల్లా, టి.ఎన్.జి.ఓ. కాలనీ, వరంగల్ రోడ్డున ఉన్న ప్లాట్లు యందు 81 నంబరు కలిగిన పడమర ముఖము గల 175 చ॥గ॥ స్థలం అమ్మబడును. సెల్: 9908312020.

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీ మిత్ర, గ్రీన్ సిటీలో ప్లాట్లు కొనబడును, అమ్మబడును. నో బ్రోకర్స్. Ph: 9553973999 , 6303049720

ఖమ్మం శ్రీరామ్ హిల్స్ పక్కన శ్రీబృందావనం కాలనిలో ఉత్తరం 40 ఫీట్ రోడ్ ఉన్న 201 చ.గ. స్థలం అమ్మబడును. చ.గ. 25000. ఫోన్: 6302163269.

AP రాజధాని అమరావతికి, ORR కి హైద్రాబాద్ రోడ్‌కి IRR కి "నడిమధ్యలో" మా వెంచర్ నందు "దసరా ఆఫర్"లో 100 గజాలు 7 లక్షలు మాత్రమే. సంప్ర॥ 79812 84993.

దసరా ఆఫర్: ఫ్రీ రిజిస్ట్రేషన్, హైద్రాబాద్‌లో HMDA & DTCP ప్రాజెక్ట్స్ అన్ని డెవలప్‌మెంట్స్, లోన్స్‌తో విజయవాడ, సాగర్, శ్రీశైలం హైవేలలో ప్లాట్లు. Ph: 9154102338

ఖమ్మం ఎన్టీఆర్ విగ్రహం బైపాస్ రోడ్డు రస్తోగినగర్ తూర్పు ఫేస్ 108 గ. స్థలం అమ్మబడును. ఆరెంపుల శ్రీనిధి వెంచర్‌లో తూర్పు ఫేస్ 110 గ. స్థలం అమ్మబడును. సెల్: 9246901488, 9550430098.

COMMERCIAL
Vijayawada Highway Facing
Commercial Plots 3000 Sq.yds
Near Kamineni Hospital,
Narkatpally Town.
Suitable for Hotels, Petrol Pumps & Future investment.
9618918917 / 9110575797

WANTED

ప్రముఖ నిర్మాణ సంస్థకు హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు, తిరుపతి నగరాలలో అపార్ట్‌మెంట్స్ నిర్మాణం కొరకు స్థలం కావలెను. ✆ 82977 01800.

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్ B/W
రూ. 435/- మాత్రమే
(GST అదనం)

ఖమ్మంలోని ప్రముఖ సంస్థ నందు పనిచేయుటకు స్త్రీ/పు, విశ్రాంత ఉద్యోగులు కావలెను. ✆ 9700603643, 7730068211.

PROPERTY FOR SALE

New Paloncha 532 sq.yards plot cum house For Sale (south and west facing) Srinagar Colony Dampet X Road. Badradri kothagudem Dt. Telengana. CP: 9492972375, 9989648937

TO LET

ఖమ్మం శ్రీనగర్‌కాలనీలో రోడ్-6 మెయిన్‌రోడ్డు ఫేసింగ్ 3 బెడ్‌రూమ్స్ పోర్షన్ 1500 Sft కమర్షియల్ ఫ్యామిలీకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 7382664450.

ఖమ్మం వైరారోడ్డు శ్రీశ్రీ సర్కిల్‌కు 100 గజాల దూరంలో క్రింద పార్కింగ్ పైన 4 అంతస్థులు మొత్తం 8 ఫ్లాట్స్ అన్ని 3 BHK గలవి ఒక్కొక్కటి 1400 SFT & లిఫ్ట్ సౌకర్యంతో ఏకమొత్తంగా గానీ విడివిడిగా గానీ అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9573047619.

COMMERCIAL

ఖమ్మం స్టేషన్‌రోడ్ (Old Himalaya Store) మీనా కాంప్లెక్స్‌లో గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్‌లు విడిగా లేదా కలిపి గానీ కమర్షియల్ పర్పస్ అద్దెకు ఇవ్వబడును (లిఫ్ట్ సౌకర్యం కలదు). సం॥ 9440227235.

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఖమ్మం కవిరాజ్‌నగర్ తెలంగాణ ఏజెన్సీపైన 1500 Sft హాల్ 2 ఫ్లోర్స్ కమర్షియల్, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 7382664450.

JOBS

హైదరాబాద్ దిల్‌సుఖ్‌నగర్‌లో బ్రాహ్మణ స్త్రీలు మాత్రమే బ్రాహ్మణ కుటుంబంనందు అక్కడే ఉండి వంటకు స్త్రీలు (ఇద్దరు) మరియు కేర్‌టేకర్ కావలెను. Ph: 9866252220

45 సం||లు వయస్సు పైబడి పాస్‌పోర్ట్ కలిగి ఉండి ఇంటిపని, వంటపని చేయుటకు ఒక మహిళకు మంచి అవకాశం కలదు. సంప్ర|| 9849699305.

ఖమ్మం గాంధీచౌక్ నందు గోల్డ్‌షాప్‌లో పనిచేయుటకు మగ మనిషి ఖమ్మం లోకల్ వార్లు మాత్రమే కావలెను. సంప్రదించండి: Salary 10K నుండి Start. Cell: 9440838116.

Wanted Experienced Workers For a Retail Medical Shop at Kothagudem. Good Salary will be paid. Contact: 9392409911.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. 8317512135.

త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను / పేషంట్స్‌ని / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం. 17K. ✆ 85209 80099, 85208 74499.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం||ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

హరేకృష్ణ హోంకేర్ విజయవాడ నందు వృద్ధులను/ పేషంట్స్‌ని / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం 18K. ✆ 96405 28899, 96406 48899.

ఖమ్మం, ఇల్లెందు 'X' రోడ్, సమత నర్సింగ్ హోమ్ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్ మరియు రిసెప్షనిస్ట్ కావలెను. సంప్ర (9AM To 5 PM), Cell: 6309889361.

Hydలో 5 స్టార్ హోటల్స్, మల్టిప్లెక్స్ మాల్స్, సర్వీస్ బాయ్స్ & గర్ల్స్. 16000/- to 24000/- ఫ్రీ రూం+మీల్స్. సె.గార్డ్స్, సూ.వైజర్స్. Ph: 8466882075, 9703006077

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

భవ్యశ్రీ వృద్ధాశ్రమం ఖమ్మం నందు సూపర్‌వైజర్‌గా పనిచేయుటకు ఆసక్తి గల యువకుడు కావలెను. భోజనం, వసతి సౌకర్యం కలదు. 9666334674.

నూతన Tata Life రోటరీనగర్‌కి అడ్వైజర్/ లీడర్లు కావాలి. కమీషన్ బేస్. ఉద్యోగులు, చిట్‌ఫండ్, రియల్ ఎస్టేట్, మార్కెటింగ్ వారు సంప్ర. ఫుల్ టైం/పార్ట్ టైం. 9032224561.

DRIVERS

EVZIP Mobility, Wanted Drivers (60) at Gachibowli, Hyderabad. 12 Hours Duty. Free Food during Duty Hours. Decent Salary. Call: 9390051628, 9390373549.

డ్రైవర్లు కావలెను. 4సం॥ల అనుభవం ఉన్నవారు కోకాపేటలోని ప్రముఖ కార్పొరేట్ ఆఫీస్‌కి. మంచి జీతం+ 2వీలర్+ రూం+ భో॥ ఫ్రీ.. వ.35 లోపు. Ph: 7416396781.

102 వాహనంలో అక్రమంగా టేకు కలప తరలింపు..!



దుమ్ముగూడెం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చిననల్లబెల్లి-రాయిగట్టు గ్రామాల సమీపంలో 102 వాహనంలో అక్రమంగా తరలిస్తున్న టేకు దిమ్మెలను పోలీసులు పట్టుకున్నారు. చిననల్లబెల్లి-రాయిగట్టు గ్రామాల వైపు సీఐ అశోక్ తన సిబ్బందితో శుక్రవారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో 102 వాహనం డ్రైవర్ నవీన్ జిన్నెలగూడెం గ్రామం నుంచి టేకు దిమ్మెలను అక్రమంగా మోరంపల్లి బంజర్ వైపు తరలిస్తున్నాడు. అనుమానంతో సీఐ అశోక్ వెంటనే వాహనాన్ని చిననల్లబెల్లి-రాయిగట్టు వద్ద తనిఖీ చేసేందుకు ప్రయత్నించగా డ్రైవర్ నవీన్ అతివేగంతో వాహనాన్ని నడుపుతూ మార్గంమధ్యలో వదిలేసి చాకచక్యంగా తప్పించుకొని పారిపోయాడు. అదే సమయంలో శ్యామల పాపారావు అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై 102 వాహనాన్ని అనుసరిస్తున్నాడు. ఈ వ్యవహారంలో అతనికీ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించి వెంటనే అతడిని అదుపులోకి తీసుకొని టేకు కలపతో పాటు 102 వాహనాన్ని అటవీ శాఖ అధికారులకు అప్పగించారు. ఏడు టేకు దిమ్మెల ఖరీదు సుమారు రూ.83,094 ఉన్నట్లు అటవీ శాఖ సిబ్బంది అంచనా వేశారు. ఫారెస్టు రేంజి అధికారి కమల కేసు దర్యాప్తు చేపట్టారు.

రూ.30 లక్షల రాగితీగ చోరీ

వేంసూరు, న్యూస్‌టుడే: యర్రసానివారిబంజరులోని వేంసూరు ఎత్తిపోతలకు సంబంధించిన అయిదు విద్యుత్తు నియంత్రికలను గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం పగులగొట్టి వాటిలో రాగితీగను అపహరించుకు వెళ్లారు. ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు రంగారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వీటి విలువ రూ.30 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు.

చికెన్ ధరల వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.

సత్తుపల్లి

•సత్తుపల్లి •మధిర •వైరా

ఆర్టీసీ అమరులకు నివాళి


చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

మధిర, న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సంస్మరణ దినాన్ని మధిర డిపో వద్ద ఉద్యోగులు శనివారం పాటించారు. ఎంప్లాయిస్ యూనియన్, ఎస్‌డబ్ల్యూఎఫ్, రాష్ట్ర కార్యదర్శులు కె.అరుణకుమారి, టీసీఎన్ రెడ్డి, ఎంప్లాయిస్ యూనియన్ డిపో కార్యదర్శి నాగుల్‌మీరా, నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్‌రావు, జేవీకే రావు, ఆర్ ఎస్‌రావు, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు కేవీ రెడ్డి, పీజేరావు, నాగరాజు, ఇస్మాయిల్, కిశోర్‌కుమార్, బండి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై పీడీఎస్‌యూ పోరాటం

కారేపల్లి: విద్యారంగ సమస్యల పరిష్కారానికి పీడీఎస్‌యూ కృషి చేస్తోందని సంఘం జిల్లా అధ్యక్షుడు క్రాంతి, నాయకురాలు వై.జానకి అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం సమావేశం నిర్వహించారు. 50 ఏళ్ల విప్లవ ప్రస్థానంలో ఎన్నో విజయాలు సాధించిన ఘనత పీడీఎస్‌యూదే అన్నారు. 21న ఖమ్మంలో నిర్వహించే సభను విజయవంతం చేయాలని కోరారు. రాహుల్, ప్రశాంత్, సంపత్, రోహిత్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
సత్తుపల్లి : 93922 39905
మధిర : 98668 05652
వైరా : 76619 46938

స్థానికులు: ఆత్మకూరు నుంచి మాటూరు క్రాస్ రోడ్డు రహదారి గుంతలమయంగా మారింది. ఖాజీపురం పాలిటెక్నిక్ కళాశాల దాటిన తరువాత ఉన్న గుంత ప్రమాదకరంగా ఉంది.

రాంబాబు ఏఈ ర.భ.: గుంతలు పూడ్చటం కోసం ప్రతిపాదనలు పంపాం. మంజూరు కాగానే మరమ్మతులు చేయిస్తాం.

– మధిర గ్రామీణం, న్యూస్‌టుడే

స్థానికుడు: ద్వారకాపురికాలనీ రోడ్ నంబర్-8 చివరలో డ్రైనేజీ పూడిపోయింది. ఇళ్లలో వాడుకున్న వృథానీరు నిల్వ ఉండి దుర్వాసన వెదజల్లుతుంది.

రాధాకృష్ణ, శానిటరీ ఇన్‌స్పెక్టర్: సమస్య మా దృష్టికి రాలేదు. వెంటనే పరిశీలించి పూడికలు తీయిస్తాం.

– సత్తుపల్లి, న్యూస్‌టుడే



అధిక సంఖ్యలో సభ్యత్వ నమోదు

తల్లాడ, న్యూస్‌టుడే: దేశంలో అత్యధిక సభ్యత్వం ఉన్న పార్టీ భాజపా అని ఆ పార్టీ నేత తాండ్ర వినోద్‌రావు, పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. తల్లాడలో పార్టీ మండల అధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అత్యధిక సంఖ్యలో భాజపా సభ్యత్వాన్ని నమోదు చేపట్టేందుకు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గాదె కృష్ణారావు, తమ్మిశెట్టి కృష్ణ, తొండపు మధు తదితరులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ స్థలం కేటాయిస్తే ఊరుకోం'

సత్తుపల్లి, న్యూస్‌టుడే: సత్తుపల్లిలోని నీలాద్రి అర్బన్ పార్కు ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఖబరస్థాన్‌కు కేటాయిస్తామంటే ఊరుకోమని భాజపా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. సత్తుపల్లి ఎన్టీఆర్‌నగర్ పార్టీ కార్యాలయంలో శనివారం ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే రాగమయి సింగరేణి స్థలాన్ని ఖబరస్థాన్‌కు కేటాయించాలని కలెక్టర్‌ను కోరడం సరికాదన్నారు. సమావేశంలో పాలకొల్లు శ్రీను, నాయుడు రాఘవరావు, సుదర్శన్ మిశ్రా, రహంతుల్లా, శేషగిరిరావు పాల్గొన్నారు.

సేదదీరే దారే లేదు..

☆ పిచ్చిమొక్కల నిలయాలుగా పట్టణ ప్రకృతి వనాలు

పురవాసులకు ఆహ్లాదకర వాతావరణం అందించేందుకు మున్సిపాలిటీల్లో గత ప్రభుత్వం రూ.లక్షల వ్యయంతో పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. భిన్న రకాల మొక్కలు, చెట్లతో వనీకరణ, ప్రజలు సేదదీరేందుకు బల్లలు, నడిచేందుకు వీలుగా ట్రాక్‌లు, పిల్లలు ఆడుకునేందుకు వ్యాయామ, ఆట పరికరాలు అందులో సమకూర్చారు. కొంతకాలం పట్టణ వాసులకు ఆహ్లాదం పంచినా అనంతర కాలంలో అధికారులు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ కరవైపోవటంతో లక్ష్యం నీరుగారుతోంది. మధిర, సత్తుపల్లి లాంటి పట్టణాల్లో ప్రకృతి వనాలు ఆనవాళ్లు కోల్పోయాయి. రూ.లక్షల నిధులు నిరుపయోగమయ్యాయి.

- సత్తుపల్లి, మధిర, వైరా, న్యూస్‌టుడే



మధిర

మూడుచోట్ల పట్టణ ప్రకృతి వనాలు ఏర్పాటు చేశారు. మొదట్లో కొన్ని నెలలపాటు వీటి ఆలనాపాలన సజావుగా సాగింది.

1. లడక్‌వీధిలో ఏర్పాటు చేసిన వనంలో క్రీడా సామగ్రి సమకూర్చలేదు. నాటిన చెట్లు పూర్తిగా ఎండిపోయాయి.
2. రైల్వే క్వార్టర్స్ వద్ద ఏర్పాటు చేసిన వనంలో పిల్లల ఆట పరికరాలు, కూర్చునే బల్లల చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి విష సర్పాలకు నిలయంగా మారింది. సేదదీరే వీలేలేదు.
3. స్మృతి వనంలో ఏర్పాటుచేసిన వనంలో అసలు మొక్కలే కనిపించకపోవటం గమనార్హం.

'అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టిన వారికి నోటీసులు అందించి అపరాధ రుసుం వసూలు చేస్తాం. ఆ ఆదాయంతో అదనపు సిబ్బందిని నియమించుకుని ప్రకృతి వనాలు నిర్వహిస్తాం'.

– షఫీఉల్లా, కమిషనర్


రైల్వే క్వార్టర్స్ వద్ద అధ్వానంగా ఉన్న వనం

వైరా


వైరా శాంతినగర్‌లో బోర్డు మాత్రమే ఏర్పాటు చేశారు..

☆ 20 వార్డులు, 35 వేల జనాభా ఉన్న వైరాలో కనీసం నాలుగు పట్టణ ప్రకృతి వనాలుండాలి. స్థల కొరతతో ఒక్కటీ ఏర్పాటు కాలేదు. ప్రభుత్వ స్థలాల లభ్యత అభివృద్ధి నిరోధకంగా మారింది.

☆ జలాశయం ఆనకట్ట కిందిభాగంలో ప్రకృతి వన ఏర్పాటుకు ప్రయత్నించినా సాధ్యపడలేదు. విలీన గ్రామాల్లోనూ అడుగులు పడలేదు.

☆ శాంతినగర్ సమీపంలోని ఎన్ఎస్పీ స్థలంలో గతేడాది హడావిడిగా బోర్డు ఏర్పాటుచేశారు. కానీ వివాదాల నేపథ్యంలో అందులో మొక్కలు వేయలేదు. స్థిరాస్తి వ్యాపారుల వెంచర్ల నుంచి వచ్చిన గ్రీన్‌బెల్టు స్థలాల్లోనే మొక్కలుంచినట్లు అధికారులు స్పష్టం చేస్తున్నారు.

సత్తుపల్లి

అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో సత్తుపల్లిలో పట్టణ ప్రకృతి వనాలు అసాంఘిక కార్యక్రమాలకు వేదికగా మారుతున్నాయి.

☆ తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన వనంలో చిన్న పిల్లలు ఆడుకునే పరికరాలు మినహా పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. పిచ్చిచెట్లు పెరిగి విష సర్పాలకు నిలయంగా మారింది. నీరందించకపోవటంతో మొక్కలన్నీ ఎండిపోతున్నాయి.

☆ కాకర్లపల్లి వనంలో వాకింగ్ ట్రాక్‌కు వాడిన టైల్స్ దెబ్బతింటున్నాయి. కొందరు మద్యం తాగుతూ సీసాలు పడేస్తున్నారు. ఆకతాయిలకు అడ్డాగా మారింది. పిచ్చి మొక్కలు, గడ్డి పెరిగిపోతోంది.

★ 'సిబ్బంది కొరతతో నిర్వహణలో జాప్యం చోటుచేసుకుంది. వెంటనే పరిస్థితులు చక్కదిద్దుతాం.' – ఎం.రవిబాబు, మున్సిపల్ కమిషనర్.


తహసీల్దార్ కార్యాలయ సమీపంలో ఎండిపోయిన చెట్ల కొమ్మలతో ప్రకృతి వనం

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

వేంసూరు, న్యూస్‌టుడే: పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీకొన్న ఘటనలో వేంసూరు మండలం లింగపాలేనికి చెందిన అడపా నవీన్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. శనివారం రాత్రి ఈ ప్రమాదం చోటుచేసుకుంది. నవీన్ లింగపాలెం నుంచి బైక్‌పై పెనుబల్లి మండలం లంకపల్లి వద్ద హైవేపైకి రాగానే సత్తుపల్లి నుంచి ఖమ్మం వైపు వెళ్తున్న ఆయిల్ ట్యాంకర్ ఢీకొట్టింది. లారీ ఆపకుండా వెళ్తుండగా స్థానికులు వెంబడించి మండాలపాడు వద్ద పట్టుకున్నారు. డ్రైవరును పోలీసులకు అప్పగించారు. గాయపడిన నవీన్‌ను సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీఎంబంజరు ఎస్సై వెంకటేష్ విచారణ చేస్తున్నారు.

ఎత్తిపోతల రాగి తీగ చోరీ

కల్లూరు, న్యూస్‌టుడే: కప్పలబంధం లాకుల సమీపంలో ఖాన్‌ఖాన్‌పేట ఎత్తిపోతలకు సంబంధించి ట్రాన్స్‌ఫార్మర్‌లోని రాగి తీగ, ఆయిల్‌ను చోరీ చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ షాకీర్ పేర్కొన్నారు. తీగ విలువ రూ.32 వేలు ఉంటుందని లిఫ్టు ఛైర్మన్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

ఎమ్మెల్యే పర్యటన


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న రాందాస్‌నాయక్

కారేపల్లి, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ లావుడ్యా తండాలో నిర్వహించిన నాభిశిల, ముత్యాలమ్మ విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గుట్టకిందగుంపు, అప్పాయిగూడెం, ఆల్యాతండా, సీతారాంపురం, కొత్తూరుతండాలో పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించి ఓదార్చారు. అధైర్యపడొద్దు అండగా ఉంటానని భరోసా కల్పించారు. కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, మండలాధ్యక్షుడు తలారి చంద్రప్రకాష్, ఇమ్మడి తిరుపతిరావు, బానోతు రాంమూర్తినాయక్, మల్లెల నాగేశ్వరరావు, భీముడు, నర్సింగ్ శ్రీనివాసరావు, అయిలయ్య, హీరాలాల్, భద్రు ఉమాశంకర్ పాల్గొన్నారు.

వెంకటస్వామి జయంతి


కల్లూరు: నివాళి అర్పిస్తున్న ఆర్డీఓ రాజేందర్‌గౌడ్

కల్లూరు, న్యూస్‌టుడే: ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, తెలంగాణ తొలి దశ ఉద్యమకారుడు గడ్డం వెంకటస్వామి జయంతిని కల్లూరులో శనివారం నిర్వహించారు. ఆర్డీఓ రాజేందర్ గౌడ్, తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్ వారివారి కార్యాలయాల్లో వెంకటస్వామి చిత్రపటానికి నివాళి అర్పించారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ముదిగొండ: అమ్మపేటలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏసీడీపీఓ శాంతి శనివారం తనిఖీ చేశారు. గర్భిణులు, బాలింతలతో మాట్లాడారు. పర్యవేక్షకురాలు రాజకుమారి, అంగన్‌వాడీ టీచర్ పద్మ పాల్గొన్నారు.

కళాశాలకు సామగ్రి వితరణ


నాగులవంచ కళాశాలకు సామగ్రి అందిస్తున్న వీవీసీ ప్రతినిధులు

చింతకాని, న్యూస్‌టుడే: నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వీవీసీ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.75 వేల సామగ్రిని సంస్థ ప్రతినిధులు శనివారం అందజేశారు. రెండు బీరువాలు, కుర్చీలు, సౌండ్ సిస్టంను సమకూర్చారు. వీవీసీ ప్రతినిధులు వెంకన్న, మురళీకృష్ణ, కళాశాల ప్రిన్సిపల్ నవీన్‌బాబు పాల్గొన్నారు.

స్వాగత వేడుక

సత్తుపల్లి, న్యూస్‌టుడే: స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో శ్రీనారాయణ జూనియర్ కళాశాల స్వాగత వేడుకలను ఛైర్మన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య ఆధ్వర్యంలో నిర్వహించారు. వేడుకల్లో ఎమ్మెల్యే మట్టా రాగమయి పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చదువులో రాణించాలని సూచించారు. * 22వ వార్డులో డిజిటల్ కార్డు పైలట్ ప్రాజెక్టు సర్వేను ఎమ్మెల్యే రాగమయి పరిశీలించారు. సంక్షేమ పథకాల అమలును సులభతరం చేసేందుకు ఈ కార్డు దోహదపడుతుందని పేర్కొన్నారు.

యువతకు క్రీడా సామగ్రి పంపిణీ

కారేపల్లి: కారేపల్లిలో క్రికెట్ క్రీడాకారులకు భారాస మైనార్టీ సెల్ జిల్లా నాయకుడు షేక్ గౌసుద్దీన్ క్రీడా సామగ్రి శనివారం అందించారు.

పురస్కారం ప్రదానం

కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు వాసి, రాష్ట్ర హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ అధ్యక్షురాలు ఎనుముల రుక్మిణికి 'మనం ఫౌండేషన్' ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శనివారం సాయంత్రం సత్కరించారు. సినీ హీరో నరేష్ చేతుల మీదుగా జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందుకున్నారు. హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ బి.రాసు, రాష్ట్ర ఇన్‌ఛార్జి తెల్లూరి చిన్న యేసు, ఖమ్మం జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షురాలు కృష్ణవేణి పాల్గొన్నారు.


సత్కారం అందుకుంటున్న ఎనుముల రుక్మిణి

అసలే అక్రమం.. ఆపై అర్హత లేని చోదన



అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను మధిర పట్టణంలో శనివారం ఓ బాలుడు వేగంగా నడుపుతూ భయభ్రాంతులకు గురిచేశాడు. బుచ్చిరెడ్డిపాలెం ఇసుక ర్యాంపు నుంచి ఓ ఇటుకల వ్యాపారికి కూపన్‌పై వెళ్లాల్సిన ట్రాక్టర్‌ను బహుళ అంతస్తుల భవన నిర్మాణానికి తీసుకొచ్చి అన్‌లోడ్ చేశాడు. 'న్యూస్‌టుడే' ఆరాతీయగా మెకానిక్‌గా పనిచేస్తున్నానని ఈ రోజే ట్రాక్టర్ నడిపేందుకు వచ్చానని సమాధానం ఇచ్చాడు. ఎస్సై సంధ్యను సంప్రదించగా.. లైసెన్సు లేకుండా వాహనాలు నడిపితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. – మధిర, న్యూస్‌టుడే

ప్రమాదం అల్లుకుంది..



కల్లూరు పట్టణ పరిధిలోని అంబేడ్కర్ నగర్ గ్రామ శివారు, దారుకబంజర్ గ్రామ శివారులో విద్యుత్ స్తంభాలకు, తీగలకు పిచ్చితీగలు అల్లుకుంటున్నాయి. వర్షాలు కురిసిన సమయంలో ఎర్తింగ్ సమస్యతోపాటు సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందని స్థానికులంటున్నారు. ఏఈలు గణేష్, తిరుపతయ్య మాట్లాడుతూ తీగలను తొలగించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

– కల్లూరు, న్యూస్‌టుడే

'ప్రాణికోటికి మొక్కలే ఆధారం'

పెనుబల్లి, న్యూస్‌టుడే: మొక్కలను పెంచటమంటే ప్రస్తుత, భవిష్యత్తు తరాలకు నిలువ నీడనూ, ఆరోగ్యాన్ని ప్రసాదించటం లాంటిదని పద్మశ్రీ వనజీవి రామయ్య తెలిపారు. పెనుబల్లి జూనియర్ కళాశాలను శనివారం వనజీవి సందర్శించారు. అటవీ శాఖ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వన్యప్రాణి సంరక్షణ మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపల్ ఎస్‌డీ యూసఫ్, ఎన్ఎస్ఎస్ పీవో రత్నాకర్, ప్రవీణ్, తిరుమలయ్య, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ సురేశ్, సెక్షన్ ఆఫీసర్ కాళ్ల, ఎఫ్‌బీవోలు పాల్గొన్నారు.


జూనియర్ కళాశాలలో మొక్కలు నాటుతున్న వనజీవి రామయ్య, అటవీ శాఖాధికారులు, కళాశాల ప్రిన్సిపల్

వైద్య విద్యార్థినికి చేయూత


కట్టా, ముళ్లపాటి, దాతల నుంచి నగదు అందుకుంటున్న విద్యార్థిని

వైరా, న్యూస్‌టుడే: వైరా మున్సిపాలిటీ దుద్దేపుడికి చెందిన వైద్య విద్యార్థినికి దాతలు చేయూత అందించారు. పానమ్ హర్షిత చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోవడంతో తాతయ్య, అమ్మమ్మ జోజి, ప్రకాశం వద్ద పెరిగింది. పట్టుదలతో చదివి మెడిసిన్ సీటు సాధించినప్పటికీ కనీస విద్యా ఫీజులు, ఇతర నిర్వహణ ఖర్చులు లేక ఇబ్బందులు పడుతోంది. మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్ రావు ద్వారా తెలుసుకున్న ప్రవాసీయుడు కట్టా కిరణ్ రూ.25 వేలు, కట్టా శేఖర్ రూ.10 వేలు ప్రకటించారు. శనివారం విద్యార్థినికి అందించారు. పుర వైస్‌ఛైర్మన్ ముళ్లపాటి సీతారాములు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, భారాస పట్టణ అధ్యక్షుడు మద్దెల రవి, కట్టా నర్సింహారావు, మోటపోతుల సురేశ్, సూర్యదేవర శ్రీధర్ పాల్గొన్నారు.

☆ మెడిసిన్ మూడో సంవత్సరం చదువుతున్న ఎం.భవితకు లయన్స్ క్లబ్ బాధ్యుడు చింతోజు నాగేశ్వరరావు, సీత దంపతుల ఆధ్వర్యంలో రూ.10 వేలను శనివారం అందించారు. అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ వెంకటేశ్వరరావు, అబ్బూరి రమేశ్, రామ్‌గోపాల్, వనమా విశ్వేశ్వరరావు, కొమిరిశెట్టి శ్రీధర్ పాల్గొన్నారు.

డీఎస్సీ నియామకాలను నిరసిస్తూ 9న ర్యాలీ

బోనకల్లు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మాదిగలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తోందని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునిల్ మాదిగ విమర్శించారు. బోనకల్లులో శనివారం సంఘం మండల సమావేశంలో మాట్లాడారు. సుప్రీం తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం డీఎస్సీ నియామకాలు చేపట్టిందని, అందుకు నిరసనగా ఈ నెల 9న ఖమ్మంలో పెద్దఎత్తున నిరసన ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సంఘం రాష్ట్ర నాయకుడు నాగరాజు మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటా హనుమంతరావు మాదిగ, తాళ్లూరి ప్రకాశ్ మాదిగ, మర్రి కరణం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్‌రెడ్డి ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయటం అన్యాయమని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు ఏపూరి వెంకటేశ్వరరావుమాదిగ, కొలికపోగు వెంకటేశ్వర్లుమాదిగ అన్నారు. శనివారం తల్లాడలో దారెల్లి వెంకటేశ్వర్లుమాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ నెల 9న ఖమ్మంలోని అంబేడ్కర్ విగ్రహం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నల్లజెండాలతో భారీ ప్రదర్శనలు నిర్వహిస్తామన్నారు. అంతకుముందు తల్లాడలో నాయకులు ప్రదర్శన నిర్వహించారు.



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు ఏపూరి వెంకటేశ్వరరావుమాదిగ

పూల సింగిడి.. పూజల సందడి

దేవీనవరాత్రుల ఉత్సవాల్లో దుర్గా అమ్మవారు శనివారం అన్నపూర్ణాదేవి అవతారంలో దర్శనమిచ్చారు. మండపాల వద్ద మహిళలు బతుకమ్మ సంబురాలు ఉత్సాహంగా నిర్వహించారు. పలు ప్రాంతాలో అన్నదానం చేశారు. పలు ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో విద్యార్థినులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా బతుకమ్మ ఆడిపాడారు. - న్యూస్‌టుడే యంత్రాంగం


తల్లాడలో అన్నపూర్ణదేవి అలంకరణలో అమ్మవారు


సత్తుపల్లి: శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలోని అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే రాగమయి తదితరులు


ఏన్కూరు కోదండ రామాలయంలో అన్నపూర్ణాదేవి అలంకరణలో అమ్మవారు


మధిర మండలం దెందుకూరులో అన్నపూర్ణదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు


ఎర్రుపాలెంలో భక్తులకు అన్నదానం


తల్లాడ: బాలభారతి విద్యాలయంలో..


మధిర శ్రీనిధి డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు


వైరా: న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో..


రాగూర్ విద్యాసంస్థల్లో బతుకమ్మ సంబరాలు


బోనకల్లు: ప్రభుత్వ ఉద్యోగులు, ఎంపీడీవో, తహసీల్దార్, ఇతర అధికారులు

సన్నాల సాగు.. మెరుగు

☆ నియోజకవర్గంలో గణనీయంగా పెరిగిన విస్తీర్ణం



కొణిజర్ల, న్యూస్‌టుడే: వర్షాలు సమృద్ధిగా పడటం, సాగర్ జలాలు రావడంతో వరి సాగు గణనీయంగా పెరిగింది. ప్రభుత్వం బోనస్ ఇస్తామని చెప్పడంతో ఈ వానాకాలం రికార్డు స్థాయిలో సన్నగింజ రకాల సాగు పెరిగింది. విత్తనాలు దొరక్క కొందరు దొడ్డు గింజ రకాలనే సాగు చేశారు. క్వింటాకు రూ.500 చొప్పున బోనస్ ఇచ్చి కొనుగోలు చేస్తామని ప్రభుత్వం చెప్పడంతో నియోజకవర్గంలో నీటి సదుపాయం సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో రైతులు సన్నాల సాగుకు మొగ్గు చూపారు. సాగర్ ఆయకట్టు పరిధిలో కొణిజర్ల, ఏన్కూరు మండలాలతోపాటు జూలూరుపాడు, కారేపల్లి మండలాల్లోనూ 15 వేల ఎకరాల్లో సన్నాలను వేశారు. వాతావరణం అనుకూలంగా ఉండి మంచి దిగుబడులు వస్తే రైతుల కష్టాలు గట్టెక్కే పరిస్థితి ఉంది.

నియోజకవర్గంలో ఇలా..
సన్నసాగు విస్తీర్ణం: 34 వేల ఎకరాలు
వైరా జలాశయం పరిధిలో: 19 వేల ఎకరాలు
కొణిజర్లలో: 6,100 ఎకరాలు

తెగుళ్ల బెడద తట్టుకుంటే.. ఇటీవల వరదలకు వాగులు, చెరువుల కింద కొంతవరకు వరి దెబ్బతింది. సన్నాలకు తెగుళ్ల బెడద అధికం. అధిక వర్షాలు, అధిక ఉష్ణోగ్రతల కారణంగా చీడపీడలు వ్యాపించే ప్రమాదం ఉంది. సన్నరకాల్లో సుడిదోమలు, తెగుళ్ల తీవ్రత ఎక్కువగా ఉండి దిగుబడులను ప్రభావితం చేసే ఆస్కారం ఉంటుంది. రైతులు అప్రమత్తంగా ఉంటూ సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని కొణిజర్ల ఏవో బాలాజీ తెలిపారు. తెగుళ్ల వల్ల ఎకరానికి పెట్టుబడి రూ.25 వేలకుపైగా అయితుందని అన్నదాతలు వాపోతున్నారు.

(c) eenadu

ఖమ్మం

• ఖమ్మం • పాలేరు

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా ఆదివారం పలు ప్రాంతాల్లో సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ ఎం.మౌలిక ఒక ప్రకటనలో శనివారం తెలిపారు. గాంధీచౌక్ విద్యుత్ ఉప కేంద్రం మోతీనగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఐటీవీవాడ, పీఎస్‌ఆర్ రోడ్డు, వీరాంజనేయస్వామి గుడి రోడ్డు, మోతీనగర్, వాసవి గార్డెన్ లైన్, పాత లారీ ఆఫీసు లైన్, 3 టౌన్ పోలీసు స్టేషన్ రోడ్డు, గాంధీనగర్, గాంధీనగర్ స్కూల్ రోడ్డు, పంపింగ్ వెల్ రోడ్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. వి.వెంకటాయపాలెం ఫీడర్ పరిధిలోని కొత్త కలెక్టరేట్, జీఆర్‌ఆర్ శ్రీనివాసం, 'ఈనాడు' ఆఫీసు ప్రాంతం, చింతగుర్తి, వేపకుంట్ల, గణేశ్వరం ప్రాంతాల్లో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు శనివారం ఖమ్మం ఎస్‌ఆర్‌బీజీఎన్‌ఆర్ మైదానంలో ప్రారంభమయ్యాయి. సంతోష్ సేవా చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ఈ పోటీలను ఆ సంస్థ ఛైర్మన్ మురళీకృష్ణ, కాంగ్రెస్ నాయకుడు చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రారంభించారు. 40 జట్లు పాల్గొన్నాయని, ఆరు రోజులు టోర్నీ కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

ఖమ్మం: 80085 52623, 93944 50199
రఘునాథపాలెం: 8008573674
పాలేరు: 97010 67081



సమస్య: నగరంలోని రేహమత్‌నగర్, కవిరాజనగర్‌లోని వివిధ ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకుతోడుగా' దృష్టికి తెచ్చారు. సమస్యను ఈఈ కృష్ణలాల్‌కు వివరించగా ఆయన ఆదేశాల మేరకు దీపాలను ఏర్పాటు చేశారు.

సమస్య: నగరంలోని వైరారోడ్డులో దేవతా విగ్రహాలు విక్రయించిన ప్రాంతం చెత్తమయంగా మారింది. తొలగించాలి.

- ఓ పాఠకుడు

సమాధానం: తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం: కె.భీమయ్య, పారిశుద్ధ్య పర్యవేక్షకుడు.

- ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే

✆ మద్దులపల్లి పరిధిలోని బోడతండాలో అక్కడక్కడ వీధి దీపాలు వెలగడం లేదు. - ఓ పాఠకుడు, బోడతండా

✔ తండాలో వీధి దీపాలు లేని వాటిని గుర్తించి, అమర్చుతున్నాం. రెండు మూడు రోజుల్లో సమస్య పూర్తిగా పరిష్కరిస్తాం. - ప్రేమ్‌నాయక్, గ్రామ కార్యదర్శి, తిరుమలాయపాలెం, న్యూస్‌టుడే

చట్టాలపై అవగాహన అవసరం

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జిల్లా న్యాయ సేవాసంస్థ కార్యదర్శి కె.వి.చంద్రశేఖర్‌రావు అన్నారు. ఖమ్మం బాలాజీనగర్‌లోని బాలల సదనాన్ని శనివారం సందర్శించారు. బాలికలకు కనీస వసతులు అందుతున్నాయా? లేదా అని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాసంస్థ న్యాయవాది ఎం.హను మంతరావు, బాలల సదనం పర్యవేక్షకురాలు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన నైపుణ్య శిక్షణ

కూసుమంచి, న్యూస్‌టుడే: పాలేరులోని మత్స్య పరిశోధన కేంద్రంలో నాగర్‌కర్నూల్ జిల్లాకు చెందిన మత్స్యకారులకు తలపెట్టిన నైపుణ్య శిక్షణ కార్యక్రమం శనివారం రెండోరోజు కొనసాగింది. పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్యామ్‌ప్రసాద్ చేప మాంసంతో తయారు చేయగలిగే ఆదారిత ఉత్పత్తుల తయారీ, మార్కెటింగ్, ఆదాయం రాబట్టే అంశాలపై అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త రవీందర్, మత్స్యశాఖ ఫీల్డ్ ఆఫీసర్ చాముండేశ్వరి వివిధ అంశాలపై అవగాహన కల్పించారు.

నేటితో ముగియనున్న కుటుంబ సర్వే

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: **ప్రారంభమైన ఆన్‌లైన్** నియోజకవర్గంలోని రెండు ప్రాంతాల్లో చేపట్టిన కుటుంబ డిజిటల్ సర్వే ఆదివారంతో ముగియనుంది. మూడు రోజులుగా నిర్వహిస్తున్న సర్వేలో భాగంగా ఖమ్మం నగరంలోని 54వ డివిజన్ వీడీవోస్‌కాలనీ, రఘునాథపాలెం మండలం రాములుతండాలో నిర్వహించారు. ఇప్పటికే నగరపాలకంలో 1026 కుటుంబాల సర్వేను అధికారులు పూర్తి చేయగా, మిగిలిన ఇళ్ల, ఆదివారం సందర్శించనున్నారు. నగరపాలకంలో 12 బృందాలు, రాములుతండాలో రెండు బృందాలు సర్వే చేపట్టాయి. వివరాలను ఆదివారం ఆన్‌లైన్‌లో నమోదు చేసేందుకు నగరపాలకంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. తాళం వేసివున్న ఇళ్లను



వీడీవోస్ కాలనీలో సర్వే నిర్వహిస్తున్న నగరపాలక సిబ్బంది

పెండింగ్ వేతనాలు చెల్లించాలని వినతి

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ సిబ్బందికి 5 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శనివారం వినతి పత్రం సమర్పించారు. జూన్ నెల నుంచి కొంత మందికి వేతనాలు రావడం లేదని, ఇప్పుడు ఒక్కసారి జీతం చెల్లిస్తామని జీవో విడుదల చేయడం దారుణమన్నారు.

నగరం కేంద్రంగా.. ఇసుక దందా!

నిఘా

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే

ఖమ్మం జిల్లా కేంద్రంలోకి పెద్ద ఎత్తున ఇసుక అక్రమ రవాణా అవుతోంది. నగరంలోని పలు ప్రాంతాల్లో కొందరు పెద్ద మొత్తంలో నిల్వ చేసి ఏకంగా యార్డులు నిర్వహిస్తున్నారు. ఖమ్మం బైపాస్ రోడ్ శ్రీశ్రీ సర్కిల్ ప్రాంతం, కరుణగిరిలో ఇళ్ల మధ్య, బైపాస్ రోడ్‌లో ఆర్మీబి దిగువన, బోనకల్లు మమత బైపాస్‌లో బోనకల్లు రోడ్ కూడలి సహా పలు ప్రాంతాల్లో ఇసుక డంపింగ్ యార్డులు నిర్వహిస్తున్నారు. వీటి వద్ద ఉదయం, సాయంత్రం ట్రాక్టర్ల మోత హోరెత్తుతోంది. ఇటీవల వర్షాలు, వరదలకు వాగులు, వంకల్లో ఇసుక మేట వేసింది. ఇలాంటి ప్రదేశాల్లోని తోడి ఖమ్మానికి తరలిస్తున్నారు. మధిర గొండ, చింతకాని మండలాల నుంచి మున్నేరు నదిలో తవ్వి ట్రాక్టర్లలో ఖమ్మం చేరవేస్తున్నారు. మైనింగ్ అధికారులు, పోలీసులు అడపాదడపా దాడులు నిర్వహించి ట్రాక్టర్లు పట్టుకుని జరిమానాలు విధిస్తున్నా దందా నిరాటంకంగా కొనసాగుతోంది. ట్రాక్టర్లతో పాటు లారీల్లో వే-బిల్లులో నమోదు చేసే పరిమాణానికి మించి తరలిస్తున్నారు. ఒక్కో లారీకి రూ.50 వేల నుంచి రూ.75 వేల వరకు జరిమానా విధిస్తున్నారు. ట్రాక్టర్‌కు మాత్రం రూ.5 వేలే వేస్తున్నారు. అక్రమార్కులు వెంటనే చలానా రూపంలో చెల్లించేస్తున్నారు. మళ్లీ యథావిధిగా ఇసుక అక్రమ రవాణా సాగిస్తూనే ఉన్నారు.



మైనింగ్ అధికారులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్

జరిమానాలు విధిస్తున్నాం...

- రావూరి సాయినాథ్, మైనింగ్ ఏడీ, ఖమ్మం

ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ట్రాక్టర్‌కు రూ.5 వేలు జరిమానా విధిస్తున్నాం. జరిమానాలు మేము నిర్ణయించేది కాదు. ఆన్‌లైన్‌లో నమోదు చేయగానే వాహనాన్నిబట్టి జరిమానా దానంతట అదే చూపిస్తుంది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 134 కేసులు నమోదు చేసి రూ.27.37 లక్షలు జరిమానాలు విధించాం. చలానా రూపంలో ప్రభుత్వానికి చెల్లించారు. గత సెప్టెంబర్ నెలలో 22 కేసులు నమోదు చేసి రూ.1,83,700 జరిమానా వసూలు చేశాం.

అమరుల త్యాగాలు అజరామరం

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: అమరుల త్యాగాలు అజరామరమని టీఎయూ, ఎస్‌డబ్ల్యూఎఫ్, బహుజన కార్మిక సంఘం (బకాస)బాధ్యులు బి.శ్రీనివాసరావు, పి.సుధాకర్ పేర్కొన్నారు. ఖమ్మం డిపో వద్ద ఆర్టీసీ హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం అమరులైన కార్మికుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిపో కమిటీ బాధ్యులు నర్సింహాచారి, రోశయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఎ.వెంకటేశ్వర్లు, రమపతి, బాబు, వెంకటకృష్ణ, రామలక్ష్మి, శ్రీనివాసరావు, బాలాజీ, పిచ్చయ్య, మారుతి పాల్గొన్నారు. ✦ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. రీజియన్ అధ్యక్షుడు పి.రమేష్, డిపో కమిటీ అధ్యక్షుడు బుచ్చిబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బకాస కన్వీనర్ ఎల్ఆర్‌కే రావు, జి.శ్రీనివాస్, వెంకన్న, లాజర్, వీరయ్య, పురుషోత్తం, నారాయణ పాల్గొన్నారు.

కళ తప్పి వెలవెల

ఖమ్మం నగరాభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ భవనాల గోడలపై క్రీడాకారుల బొమ్మలు, సంస్కృతి సంప్రదాయాలను తెలిపే చిత్రాలను గీయించారు. అయితే ఇవన్నీ ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ కళావిహీనంగా మారాయి. ఈ అంశంపై మున్సిపల్ అదనపు కమిషనర్ సంపత్‌కుమార్ 'ఈనాడు'తో మాట్లాడుతూ కమిషనర్ ఆదేశాల మేరకు త్వరలో వాల్ ప్రాజెక్టు ద్వారా కొత్తగా బొమ్మలు వేయిస్తామని తెలిపారు. - ఈనాడు, ఖమ్మం



సర్దార్ పటేల్ మైదానం ప్రహరీపై చెదిరిన బొమ్మలు



ఇల్లెందు చౌరస్తాలోని గోడపై ముగ్గుల చిత్రాల దుస్థితి

సమగ్ర పరిశీలన అనంతరమే రుణాలు: కమిషనర్

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాలకు రుణాలు మంజూరు చేసే సమయంలో సభ్యుల వివరాలు పూర్తిస్థాయిలో పరిశీలించాలని, ఈ విషయంలో మెప్మా సిబ్బంది, బ్యాంకర్లు సమన్వయంతో పని చేయాలని కమిషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో మెప్మా ద్వారా అందిస్తున్న బ్యాంకు లింకేజీ, పీఎం స్వనిధి రుణాల లక్ష్యాలపై శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణాల మంజూరు విషయంలో సిబ్బంది అక్రమాలకు పాల్పడితే సహించబోమని హెచ్చరించినట్లు తెలుస్తోంది. బ్యాంకర్లు సైతం రుణాల మంజూరు సమయంలో అవసరమైన పత్రాలు సరి చూసుకోవడంతో పాటు, మెప్మా సిబ్బంది సంతకాలు ఉన్నాయా లేవో పరిశీలించుకోవాలన్నారు. పీఎం స్వనిధి పథకం కింద మూడో విడత రుణాలు మంజూరు వేగవంతం చేయాలని, బ్యాంకర్లు లాగిన్ పరిశీలించుకొని వెంటనే వాటిని ఆమోదించాలి. ఈ ఏడాది నిర్దేశించిన రుణ లక్ష్యాన్ని ఇప్పటికే సాధించిన దృష్ట్యా అదనపు అవసరమైతే మంజూరు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏడీఎంసీ సుజాత, ఎల్‌డీఎం, బ్యాంకర్లు పాల్గొన్నారు.



బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ అభిషేక్ అగస్త్య

7న వామపక్షాల నిరసన ప్రదర్శన

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: పాలస్తీనాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులకు నిరసనగా ఈనెల 7న ఖమ్మంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు వామపక్షాల జిల్లా నేతలు వెల్లడించారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుల సమావేశం నిర్వహించారు. సీపీఐ, సీపీఎం జిల్లా కార్యదర్శులు పోటు ప్రసాద్, నున్నా నాగేశ్వరరావు, మాస్‌లైన్, ఎన్డీ జిల్లా నాయకులు ఆవుల వెంకటేశ్వర్లు, రాజేంద్రప్రసాద్, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠలో మంత్రి

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని బైపాస్ రోడ్డులో నిర్మించనున్న అయ్యప్ప స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో కేఎంసీ మేయర్ నీరజ, కార్పొరేటర్ కమర్తపు మురళి, చావా మాధురి, సరితూడి రమ, మిక్కిలినేని మంజుల, నాయకులు పాల్గొన్నారు.

కాటమయ్య కిట్ల వినియోగంపై శిక్షణ

నేలకొండపల్లి, న్యూస్‌టుడే: నేలకొండపల్లి ఎలక్ట్రిక్ స్టేషన్ పరిధిలోని పైనంపల్లి, చెరువుమాదారం, బోదులబండ గ్రామాల్లో శనివారం కాటమయ్య కిట్ల వినియోగంపై శిక్షణ నిర్వహించారు. గీత కార్మికులు కాటమయ్య కిట్ల వినియోగం ద్వారా ప్రమాద సమయంలో ఆంగ్లం కల్లం బారినపడకుండా బయటపడొచ్చన్నారు. శిక్షణ రాష్ట్ర సమన్వయకర్త బెల్లంకొండ వెంకటేశ్వర్లు, సీఐ జగన్నాథరావు, సంక్షేమాధికారి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

కొమ్మినేపల్లిలో ఇంటింటి సర్వే

కామేపల్లి, న్యూస్‌టుడే: కొమ్మినేపల్లి పంచాయతీలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషిచేస్తానని డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబు యాదవ్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో పంచాయతీలో ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని శనివారం చేపట్టారు. కాంగ్రెస్ నాయకులు పుల్లయ్య, నరసింహా నాయక్, నాగేంద్రబాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజా ఉద్యమాలతోనే హక్కులు సాధ్యం

కామేపల్లి, న్యూస్‌టుడే: భూస్వామ్య, పెట్టుబడిదారీ వ్యవస్థ వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు చేసే హక్కులు సాధించుకోవాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆవుల వెంకటేశ్వర్లు అన్నారు. కొత్తలింగాలలో నరాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.

రక్తదాన శిబిరం

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: తలసేమియా బాధితుల కోసం ముత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. పలువురు యువకులు రక్తదానం చేశారు. ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోసిపాప్, సీపీఐ నాయకులు బాబు, శ్రీను, వెంకటనారాయణ, మనీశ్, చిన్నమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు టీఎన్జీఓ భవన్‌లో బతుకమ్మ వేడుకలు

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ ఉత్తర్వుల మేరకు ఖమ్మం టీఎన్జీఓ కాలనీలోని టీఎన్జీఓ భవనంలో ఆదివారం బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రతినిధులు కొణిదెన శ్రీనివాసరావు, జైపాల్ ఓ ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో పాల్గొనాల్సిందిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజను ఆహ్వానించినట్లు పేర్కొన్నారు. అన్ని శాఖల్లోని టీఎన్జీఓ మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆట పాటల్లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

కూసుమంచి, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి ట్రయథ్లాన్ క్రీడా పోటీలకు కూసుమంచి మండలంలోని నాయకన్‌గూడెం జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థి వి.మిత్రష్ ఎంపికయ్యాడు. ఖమ్మంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన ఎంపికల్లో ప్రతిభ చాటాడు. హన్మకొండలో జరగనున్న పోటీల్లో పాల్గొననున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ మల్లయ్య తెలిపారు. పీఈటీ బ్రహ్మచారి, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

నగరంలోని సినిమాలు.. శ్రీనివాస: సత్యం సుందరం శ్రీసాయిరాం: స్వాగ్, శ్రీ తిరుమల, వినోద: దేవర పార్ట్-1, సీఎస్ సినీ గెలాక్సీ: దక్షిణ కేపీఎస్: రాంనగర్ బన్నీ(రెండు ఆటలు), జోకర్(రెండు ఆటలు)



బతుకమ్మలతో జడ్పీ సీఈఓ దీక్ష రైనా, నాగలక్ష్మి, ఉద్యోగులు



భారాస కార్యాలయంలో దోరేపల్లి శ్వేత తదితరులు



విజయనగర్ కాలనీలో గౌరమ్మకు పూజలు చేస్తున్న మహిళలు

పూల సింగిడి.. వనితల సందడి

బృందం, న్యూస్‌టుడే: బతుకమ్మ వేడుకలు శనివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. ఖమ్మం నగరం, పాలేరు నియోజకవర్గం, రఘునాథపాలెం, కామేపల్లి మండలాల్లో మహిళలు బతుకమ్మ ఆడిపాడారు. ఉదయం గౌరమ్మకు నానబెట్టిన బియ్యం, పాలు, బెల్లం కలిపిన నైవేద్యం తయారు చేసి సమర్పించారు. గుమ్మడి, మందార పువ్వులతో బతుకమ్మలను పేర్చి అందంగా తయారు చేశారు. సాయంత్రం మహిళలు, యువతులంతా ఒక్కచోటకు చేరి బతుకమ్మలకు పూజలు చేసి ఆడిపాడారు. అమ్మవారి ఆలయాల్లో వివిధ అవతారాలను భక్తులు దర్శించుకున్నారు.



కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో...



శ్రీచైతన్య కళాశాలలో బతుకమ్మ సంబరాల్లో శ్రీవిద్య, గీతిక తదితరులు



బొమ్మ ఇంజినీరింగ్ కళాశాలలో బొమ్మ రాజేశ్వరరావు, సత్యప్రసాద్



సర్వజ్ఞ ఉన్నత పాఠశాలలో వేడుకల్లో పాల్గొన్న డైరెక్టర్ నీలిమ

ఖమ్మంలో నిమ్స్ తరహా ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలో హైదరాబాద్ నిమ్స్ తరహాలో ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం రెండో పట్టణ కమిటీ, బోడేపూడి విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఖమ్మం మంచికంటి భవన్‌లో నెలనెలా వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు మధుమేహం, రక్తపోటు, చెవి, ముక్కు, గొంతు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా అందజేశారు. వైద్యులు ఆలంపాటి రమేశ్‌రెడ్డి, దినేశ్‌కుమార్‌రెడ్డి, వినీల్, రంజిత్, అనుదీప్, పిల్లల రంగారావు వైద్య సేవలు అందించారు. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, వై.శ్రీనివాసరావు, రెండో పట్టణ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.



వైద్య శిబిరంలో రోగులకు ఔషధాలను పంపిణీ చేస్తున్న సీపీఎం నాయకులు, వైద్యులు

ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలో విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు ఘన సన్మానం చేశారు. ఇటీవల జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్‌రెడ్డికి, డాక్టరేట్ పొందిన తులసీదాసు, మరో పదిమంది ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం శనివారం చేశారు. నెహ్రూనగర్‌లో సంఘ కార్యాలయంలో వారికి శాలువా కప్పి, పూలమాలతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శరత్‌బాబు, జిల్లా గౌరవాధ్యక్షులు ఎర్నేని రామారావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సీతారాములు, జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, కార్యదర్శి సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.



ప్రభాకర్‌రెడ్డిని సన్మానిస్తున్న ఎర్నేని రామారావు, కళ్యాణం కృష్ణయ్య తదితరులు

మున్నేరులో గుర్తు తెలియని మృతదేహం

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: వెంకటగిరి సమీపంలో మున్నేరులో శనివారం సాయంత్రం ఓ గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. సుమారు 40 నుంచి 45 ఏళ్ల వయసున్న వ్యక్తి మున్నేరులో విగత జీవిగా పడి ఉన్నాడు. రెండు రోజుల క్రితమే మృతి చెంది ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మృతదేహాన్ని అన్నం శ్రీనివాసరావు బృందం సహకారంతో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.

గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: ఖమ్మం ప్రశాంతినగర్‌లో శుక్రవారం అర్ధరాత్రి ఓ బడ్డీకొట్టులో గ్యాస్ సిలిండర్ పేలి అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. పక్కనే కలప టింబర్ డిపో ఉంది. సకాలంలో మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పింది. ఎవరికీ గాయాలు కాలేదు.

WANTED
System Operators-2,
Delivery Boys-2,
TATA Ace Drivers-3.
KIRAN AGENCIES
Nehru nagar, Khammam.
Cell: 9440640022

మద్దులపల్లి మార్కెట్ పనులు పునఃప్రారంభం

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: మద్దులపల్లి మోడల్ మార్కెట్ పనులు పునః ప్రారంభాన్ని మంత్రి తుమ్మల కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. పనులు త్వరగా పూర్తిచేసి రైతులకు అందుబాటులోకి తేవాలన్నారు. ఈ నెల 9న మద్దులపల్లి మార్కెట్ పాలకవర్గ ప్రమాణ స్వీకారం ఉంటుందని దయాకర్‌రెడ్డి వివరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ బైరు హరినాథబాబు, డైరెక్టర్ వంతలు నాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వెంకటరెడ్డి, నాయకులు మద్ది మల్లారెడ్డి, తమ్మినేని నవీన్, అంబటి సుబ్బారావు, కిషోర్, హరి, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి చేయూత

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆధ్వర్యంలో పేద విద్యార్థినికి చేయూత అందజేశారు. వైరా మండలం దిద్దేపూడి గ్రామానికి చెందిన పి.హర్షితకు ఎంబీబీఎస్ చదువుల నిమిత్తం లయన్స్ క్లబ్ సభ్యులు శనివారం ఖమ్మంలోని క్లబ్ కార్యాలయంలో రూ.31 వేల నగదును అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు బొల్లికొండ శ్రీనివాసరావు, కార్యదర్శి గెల్లా శ్రీరామ్, సభ్యులు రాంబాబు, ఎం.వెంకటేశ్వరరావు, డి.పూర్ణచంద్రరావు, పాయల నాగేశ్వరరావు, విశ్వేశ్వరరావు, కృష్ణారెడ్డి, దుర్గానాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



హర్షితకు నగదు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

'ఎన్‌కౌంటర్ సరికాదు'

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్ పేరుతో పెద్దఎత్తున కాల్పులు జరిపి మావోయిస్టులను హతమార్చడాన్ని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఖండిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించినట్లు కగార్ ఆపరేషన్ ఎన్‌కౌంటర్ల స్పష్టమవుతుందన్నారు. ఈ ఘటనను ప్రజలు, ప్రజాస్వామికవాదులు ఖండించాలని కోరారు.


అలా చూస్తాడు.. ఇలా గీస్తాడు

కూసుమంచి, న్యూస్‌టుడే

సృజనకు వయసుతో సంబంధం లేదని నిరూపిస్తున్నాడు పదకొండేళ్ల మొక్కానంద్. కళ్లెదుట కన్పించిన వ్యక్తి, పక్షి, బొమ్మ, చెట్టు.. చేమ ఏదైనా సరే.. అలా చూస్తూ ఇలా గీస్తాడు.. నిమి మాలవ పల్లె వ్యవసాయ లేదా పెన్సిల్‌తో అల వోకగా చిత్రాలను గీస్తు న్నాడు. తిరుమలాయపాలెం మండలం కాకరవాయికి చెందిన పిల్లలమర్రి మొక్కానంద్ కూసుమంచిలోని సమీకృత బాలుర వసతి గృహంలో ఉంటూ ప్రభుత్వ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నాడు. హైదరాబాద్‌లో ఉండే ఓ బంధువుకు సంబంధించిన అతని బాబాయి బొమ్మలు గీస్తుండటం చూసి ఆసక్తి పెంచుకున్నాడు. ప్రాథమిక విద్యనభ్యసించే సమయంలోనే మహాత్మాగాంధీ, అంబేడ్కర్, మదర్ థెరిస్సా, అబ్దుల్ కలాం తదితరుల చిత్రాలు గీసి బిర్రుపరుచుకున్నాడు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తదితరుల రూపాలతోపాటు, ప్రకృతి అందాలను పొందుపర్చాడు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కొద్ది రోజుల క్రితం సైకిళ్ల పంపిణీ కార్యక్రమానికి పాఠశాలకు హాజరు కాగా వేదికపై కూర్చున్న మంత్రి చిత్రాన్ని మొక్కానంద్ ఓ తెల్ల కాగితంపై చకచకా గీశాడు. ఆ చిత్రాన్ని పొంగులేటికి అందించి అభినందనలు పొందాడు.



రేవంత్‌రెడ్డి చిత్రాన్ని గీస్తూ...



తన చిత్రాన్ని గీసిన మొక్కానంద్‌ను అభినందిస్తున్న మంత్రి పొంగులేటి(పాతచిత్రం)

అమృతమూర్తికి అశ్రునివాళి



మా ఇంటి దీపం.. మా కంటి వెలుగు శ్రీమతి చిల్లంచర్ల అనితకుమారి గారు మాకు తీరనిలోటు.. దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని ప్రార్థిస్తూ..

కీ.శే. చిల్లంచర్ల అనితకుమారి గారు
మరణం: 26-09-2024

భర్త: చిల్లంచర్ల అశోక్‌కుమార్
కుమార్తె - అల్లుడు: భువనగిరి అరుంధతి - డా॥ అనిల్‌గుప్త
కుమారులు - కోడలు: అరవింద్ ఘోష్ - సుస్మితసాగర్, అజయ్‌ఘోష్
మనవళ్ళు - మనవరాళ్ళు

ఇట్లు దుఃఖతప్తులు: దశదినకర్మ ది.06-10-2024 ఆదివారం లక్ష్మీశ్రీనివాస ఫంక్షన్‌హాల్, రాజీవ్‌సి, రాఘవ మహల్‌రోడ్, ఖమ్మం నందు జరుగును. కావున తెలియపరచడమైనది.

(c) eenadu